ప్రజాశక్తి

శుక్రవారం 29 ఆగస్టు 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

అధికారుల తీరుపై ఆగ్రహం

- శంకర్ విలాస్ బ్రిడ్జి అంశమై గుంటూరు కౌన్సిల్ సమావేశంలో విరుచుకుపడ్డ వైసిపి
- ప్రజాభిప్రాయానికి ప్రాధాన్యం లేదని ధ్వజం
- జగనన్న కాలనీల్లో అక్రమాలపై ఎమ్మెల్యే రామాంజనేయులు, అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే మాధవి మండిపాటు
- హోర్డింగ్‌లను ఐదు జోన్లుగా విభజించాలన్న ఎమ్మెల్యే నశీర్

సమావేశంలో ఎమ్మెల్యే రామాంజనేయులు, వైసిపి కార్పొరేటర్ల వాగ్వాదం

సమావేశంలో మేయర్ రవీంద్ర, కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో గురువారం వాడీవేడిగా జరిగింది. సమావేశానికి మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షత వహించారు. నగరపాలక సంస్థ అధికారుల తీరుపై టిడిపి, వైసిపి కార్పొరేటర్లు, ఎమ్మెల్యేలు ధ్వజమెత్తారు. జగనన్న కాలనీల్లో అక్రమాలు జరిగాయని, ఒక్కో లబ్ధిదారులు రెండు మూడుచోట్ల కనిపిస్తున్నారని ఎమ్మెల్యే బి.రామాంజనేయులు చేసిన విమర్శను వైసిపి తీవ్రంగా ఖండించింది. వైసిపి కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, బూసి రాజలత, అంబేద్కర్ తదితరులు గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకేసారి 30 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు మంజూరు చేసిన ఘన అప్పటి సిఎం జగన్‌కు దక్కిందన్నారు. వీటిని కొనసాగించకుండా ఎవో సాకులు చెప్పడం సరికాదన్నారు. అయితే గుంటూరులో నివసిస్తున్న వారికి కొర్నెపాడులో స్థలాలు ఇచ్చారని వారిలో ఒక్కరు కూడా ఇంటి నిర్మాణానికి సుముఖంగా లేరని అన్నారు. ఒకే లబ్ధిదారుడికి ఒక కాలనీలో ఇంటి స్థలం, మరోచోట టిడ్కో ఇళ్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. అందువల్ల ఈ కాలనీని రద్దు చేసి వెంటనే కొత్త లబ్ధిదారులను ఎంపిక చేయాలని, లేదా అర్హత ఉన్న వారికి రెండు సెంట్లు ఇవ్వాలని అన్నారు. వీరికి ఇళ్లు కూడా మంజూరు చేస్తామన్నారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్ పరిధిలో ఉందని కార్పొరేషన్‌కు సంబంధం లేదని మేయర్ తెలిపారు. లబ్ధిదారులంతా గుంటూరు వాసులని ఎమ్మెల్యే వాదించారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం మాట్లాడుతూ ఇందిరాగాంధీ నుంచి ఇప్పటి వరకు అన్ని ప్రభుత్వాలు ఇళ్లు మంజూరు చేస్తున్నాయని, కానీ రికార్డు స్థాయిలో వైఎస్ జగన్ ఒకే సారి 30 లక్షల మందికి స్థలాలు, ఇళ్లు ఇచ్చారన్నారు. కొన్నిచోట్ల అక్రమాలు ఉన్నాయని, ఒక్కో నాయకుడు పలుకుబడితో మంజూరు చేస్తున్నారని అనడంతో వైసిపి అభ్యంతరం తెలిపింది. వైసిపి ఎమ్మెల్సీగా ఇళ్ల స్థలాల్లో అక్రమాలని ఎలా చెబుతారని ఆ పార్టీ కార్పొరేటర్లంతా ధ్వజమెత్తడంతో సభలో గందరగోళం చెలరేగింది.

నగరంలో హోర్డింగ్‌ల నిర్మాణంపై ఎమ్మెల్యేలు రామాంజనేయులు, నశీర్, గళ్లా మాధవి మాట్లాడారు. మూడు జోన్లుగా విభజించాలని రామాంజనేయులు, మాధవి చెప్పగా ఐదు జోన్లు చేయాలని నశీర్ సూచించారు. శంకర్ విలాస్ బ్రిడ్జిపై సమావేశంలో సుదీర్ఘ చర్చ జరిగింది. డిపిఆర్ మార్చి నిర్మాణం చేయడంపై వైసిపి కార్పొరేటర్లు

▶ 2లో

గుంటూరు జిల్లా పెదకాకానిలో ప్రతిజ్ఞ చేస్తున్న వామపక్షాల శ్రేణులు

భారాలేస్తే గుణపాఠం తప్పదు

- గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వామపక్ష పార్టీల ప్రతిజ్ఞ
- విద్యుత్ ఉద్యమ అమరవీరులకు నివాళులు

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా

విద్యుత్ భారాలు మోపితే ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపిన చరిత్రను కూటమి ప్రభుత్వం గుర్తుంచుకొని, విద్యుత్ భారాలు ఉపసంహరించుకోవాలని వాపమక్ష పార్టీలు హెచ్చరించాయి. బషీర్‌బాగ్ విద్యుత్ పోరాట అమర వీరుల సంస్మరణ దినం సందర్భంగా గురువారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ప్రతిజ్ఞ చేశారు. ఇందులో భాగంగా గుంటూరులోని లాడ్జి సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని గాంధీ పార్కు ధర్నా చౌక్ వద్ద విద్యుత్ భారాలపై పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ముందుగా విద్యుత్

▶ 2లో

నరసరావుపేటలో విద్యుత్ అమరవీరులకు నివాళులర్పిస్తున్న వామపక్ష పార్టీల నాయకులు

ధ్రువపత్రాలను పరిశీస్తున్న అధికారులు

డిఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్సీకి సంబంధించి ధ్రువపత్రాల పరిశీలన గురువారం ప్రారంభమైంది. అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులతో వెరిఫికేషన్ సెంటర్ కోలాహలంగా మారింది. స్థానిక సాంబశివపేటలోని ఆంధ్రా క్రైస్తవ కళాశాలలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని పాఠశాల విద్య ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి, డిఇఒ సి.వి.రేణుక, అబ్జర్వర్ శైలజ పర్యవేక్షించారు. 19 టీముల ద్వారా వెరిఫికేషన్ చేపట్టారు. మొదటి రోజు 932 మంది అభ్యర్థులను వెరిఫికేషన్‌కు పిలిచారు. వెరిఫికేషన్‌లో ఒరినల్ సర్టిఫికెట్ల పరిశీలన, డిగ్రీలో మార్కులు, పర్సంటేజి, లోకల్/నాన్‌లోక్ తెలుసుకోవటానికి స్టడీ సర్టిఫికెట్, టెట్ మార్కులు, క్యాస్ట్ సర్టిఫికెట్, డేట్ ఆఫ్ బర్త్ తదితర వివరాలు అన్ని పరిశీలించి, ఆధార్ ఓటిపితో వెరిఫై చేస్తున్నారు. ప్రక్రియతో ఒక్కొక్క అభ్యర్థికి దాదాపు 15 నుండి 20 నిముషాల సమయం పడుతుంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా స్థాయి, జోనల్

▶ 2లో

విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట పురుగు మందు డబ్బా పట్టుకుని ఆందోళన చేస్తున్న బాధితులు

పురుగు మందు డబ్బాలతో ఆందోళన

విధుల నుండి తొలగించారని విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బాధిత షిఫ్ట్ ఆపరేటర్ల నిరసన - వైసిపి మద్దతు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

విద్యుత్ సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేటర్లు సబ్‌స్టేషన్‌కు తాళం వేసి పురుగు మందు డబ్బాతో గురువారం ఆందోళన చేశారు. మండలంలోని కొమెరపూడి విద్యుత్ సబ్ స్టేషన్‌లో గ్రామానికి చెందిన చింత సుధీర్ బాబు, వజ్రాల వెంకట వీరారెడ్డి, షేక్ మహబూబ్ సుభాని, అన్నపురెడ్డి అఖిల్‌రెడ్డి షిఫ్ట్ ఆపరేటర్లుగా పని చేస్తున్నారు. అయితే వీరు తమను అన్యాయంగా విధులనుండి తొలగించారని సబ్ స్టేషన్‌కు తాళం వేసి పురుగు మందు డబ్బాతో బైఠాయించారు. మాజీ మంత్రి అంబటి రాంబాబు, వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల సుధీర్

▶ 2లో

ఎసిబి వలలో పరిశ్రమల అధికారి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పరిశ్రమలకు ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీ నిధుల విడుదలకు ఒక వ్యాపారి నుంచి రూ.లక్ష లంచం డిమాండ్ చేసి ఎసిబికి పట్టుబడిన అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఉదంతం గురువారం వెలుగు చూసింది. గుంటూరుకు సమీపంలో పరిశ్రమ నిర్వహిస్తున్న మండేపూడి కమలాకరరావుకు ప్రభుత్వం నుంచి రాయితీ నిధులు రూ.10 లక్షలు వచ్చేందుకు అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఎం.శ్రీనివాసరావు లక్ష డిమాండ్ చేశారు. ఈ మేరకు ఒప్పందం చేసుకుని రూ.30 వేలు తీసుకుంటుండగా ఎసిబి అధికారులు గుంటూరు జిల్లా పరిషత్ ఆవరణలో పట్టుకున్నారు. తన కార్యాలయంలో కాకుండా జిల్లా పరిషత్ వద్దకు కమలాకర్‌ను రమ్మని కోరిన శ్రీనివాసరావు రూ.30 సొమ్ము తీసుకుంటుండగా ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. కమలాకరావు ముందే ఎసిబి అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారు మాటు వేసి పట్టుకున్నారు.

పెదవడ్లపూడిలో సుమన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

పెదవడ్లపూడి కొత్తపాలెంలో మండల గౌడ సంఘం అధ్యక్షులు కంచర్ల రాజేష్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ప్రముఖ సినీ హీరో సుమన్ గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా రాష్ట్ర గౌడ్ సంఘం అధ్యక్షులు వాకారామ్ గోపాల్ గౌడ్, నియోజకవర్గ గౌడ్ సంఘం అధ్యక్షులు వాకా మాధవరావు గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్‌ను రామ్ గోపాల్ గౌడ్, మాధవరావు గౌడ్, నాయకులు కట్ చేశారు. అనంతరం సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామ్ గోపాల్ గౌడ్ మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తాతా కోటయ్య, తంగిరాల గౌడ సంఘం అధ్యక్షులు జూపల్లి వెంకటేశ్వరరావు, సంఘం నాయకులు వాకా శ్రీనివాసరావు, నాగబాబు, వెంకటేష్, బాజీ, పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు వర్సిటీ విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాల సివిల్ మెకానిక్ బ్లాక్‌లోలో అమరావతి క్వాంటం వ్యాలీ ఇంటర్నల్ హ్యాక్‌థాన్‌ను గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 11 టీములు (66 మంది) విద్యార్థినీ విద్యార్థులు 13 అంశాలను ప్రదర్శించడం జరిగింది. ఇందులో టాప్ 2 టీం లను ఎంపిక చేసి ఏపీ స్టేట్ హైయర్ ఎడ్యుకేషన్ వారు సెమీ ఫైనల్‌కు ఎంపిక చేస్తారని ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ (ఎస్ .పి .ఓ .సి)డాక్టర్ .ఎండి .తౌసిఫ్ అహ్మద్ తెలిపారు. విద్యార్థులను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ .కె. గంగాధర్ ,రెక్టార్ ప్రొఫెసర్ రత్న షీలామణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ .జి . సింహాచలం, డైరెక్టరేట్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ .బ్రహ్మాజీ రావు, ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సిహెచ్. లింగరాజు అభినందిచారు.

వర్సిటీ వద్ద గణేష్ ఉత్సవాలు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద గణేష్ ఉత్సవాలు 2వ రోజు వర్సిటీ రిజిస్ట్రార్ జి.సింహాచలం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ యావత్ భారత దేశ ప్రజానీకానికి స్ఫూర్తినిచ్చే విధంగా వర్సిటీ విద్యార్థులు మట్టి బొమ్మను ఏర్పాటు చేయడం ఆనందదాయకం అని అన్నారు. కులమతాలకతీతంగా మనమంతా ఒకటే అనేటువంటి భావని ఎటువంటి వివాదాలు, ఇబ్బందులు లేకుండా విశ్వవిద్యాలయంలో జరుపుకోవడం హర్షణీయమన్నారు. ఇది విద్యార్థుల్లో ఉన్నటువంటి ఐక్యతకి నిదర్శనమని అన్నారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. ఎం. సురేష్ కుమార్, దూర విద్యా కేంద్ర డైరెక్టర్ ప్రొఫెసర్. వి. వెంకటేశ్వర్లు, హెచ్ ఓ డి ప్రొఫెసర్. ఎం. త్రిమూర్తి రావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ దివ్య తేజ మూర్తి, బాలుర, బాలికల చీఫ్ వార్డెన్స్, ప్రొఫెసర్. మల్లికార్జున్, డాక్టర్. మాధవి, ప్రొఫెసర్. ధనలక్ష్మి, సి ఎస్ ఆర్ కోఆర్డినేటర్. డాక్టర్ ఎం వెంకటరమణ, డాక్టర్. దేవకాంత్, డాక్టర్. రమణమూర్తి, డాక్టర్. కోటేశ్వరరావు, డాక్టర్. సత్య, వికాస ప్రెసిడెంట్. ప్రసాద్, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ స్టాఫ్, స్కాలర్స్, విద్యార్థిని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారుల తీరుపై ఆగ్రహం

(మొదటి పేజీ తరువాయి)

విరుచుకుపడ్డారు. తొలుత ఈ బ్రిడ్జికి మాజీ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశం పంతులు పేరు పెట్టాలని కార్పొరేటర్లు ఈచంపాటి ఆచారి కోరగా పరిశీలిస్తామని మేయర్ అన్నారు. బ్రిడ్జి నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ చేయలేదని ఏక పక్షంగా సేతు బంధన్ పథకం ద్వారా తక్కువ నిధులతో చిన్న బ్రిడ్జిని నిర్మిస్తున్నారని వైసిపి కార్పొరేటర్ రాజలత విమర్శించారు. భూములు కోల్పోతున్న వ్యాపారులకు 2013 భూసేకరణ చట్టం ద్వారా పరిహారం ఇవ్వాలని కోరారు. కార్పొరేషన్ కట్టడాల తొలగింపునకు నష్టపరిహారం, భూములు కోల్పోతున్నవారికి నష్ట పరిహారం ఇస్తున్నా కార్పొరేషన్‌కు సంబంధం లేకుండా డిపిఆర్ రూపొందించారని అన్నారు. ఈ బ్రిడ్జి రైల్వే వారికి తప్ప ప్రజలకు ఉపయోగపడదని వైసిపి కార్పొరేటర్లు ఆరోపించారు. ప్రజా సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం ప్రదర్శించడం ప్రజలను మోసం చేయడమేనని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. కుక్కల బెడద అంశాన్ని ఎప్పటికి పరిష్కరిస్తారని ప్రశ్నించారు. చిన్న పిల్లలు వీధి కుక్కల దాడికి బలై

మాట్లాడుతున్న ఎమ్మెల్యే గల్లా మాధవి

ప్రాణాలు కోల్పోయినా అధికారులు నిద్రలేచే పరిస్థితి లేదని మండిపడ్డారు. 'జంతు ప్రేమికులతో సొసైటీ ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, అది ఎందుకు ముందుకు కదల్లేదో అధికారులు చెప్పాలని ప్రశ్నించారు. అభివృద్ధి పనుల్లో అవకతవకలు వెలుగులోకి వస్తున్నాయని, అర్హత లేని కాంట్రాక్టర్లు పెద్ద కాంట్రాక్టర్ల ముసుగులో అన్ని పనులు దక్కించుకుంటున్నారని ఆరోపించారు. అక్రమ హోర్డింగులపై గత సమావేశంలో ప్రశ్నించగా 60 మంది హోర్డింగ్ నిర్వాహకులు ఉన్నారని అధికారులే చెప్పారనీ, కానీ ఇప్పుడు పారదర్శకత లేకుండా చైతన్య డిజిటల్ మీడియాకు ఏకపక్షంగా హోర్డింగుల హక్కులు కేటాయించామని బయటపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంబో హోర్డింగ్‌లు నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు తెచ్చే ఎల్ఇడి హోర్డింగులను తొలగించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆక్రమణ తొలగింపులు పేరుతో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని, దీనివల్ల రోజువారి కూలి పనులు చేసుకుని బతికే పేదలు చితికి పోతున్నారని, పేదల కోసం నిబంధనలు సడలించి, వారికి మరో చోటా ఏర్పాటు చేసుకొని అవకాశం ఇవ్వాలని కోరారు. పలు డివిజన్లలో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని పదేపదే కోరిన పట్టించుకోవడం లేదన్నారు. కాల్వల్లో డీసిల్టేషన్ పనులు సక్రమంగా జరగకపోవడంతో ప్రజలు ఇళ్ల ముందు మురికి నీటితో ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. సమావేశంలో కమిషనర్ పి.శ్రీనివాసులు, కార్పొరేటర్లు మానం పద్మశ్రీ, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, షేక్ జుమ్మాబి,కె.గురవయ్య, పఠాన్ రిహానా ఖాన్, అయిశెట్టి కనకదుర్గ, స్మిత పద్మజ, పడాల సుబ్బారెడ్డి, ఉడుముల లక్ష్మి, అజయ్, ఏరువ సాంబిరెడ్డి,షేక్ మహమూద్, బోడపాటి ఉషారాణి. మల్లవరపు రమ్య, యల్లావుల అశోక్, చిష్టి, షేక్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడారు.

ధ్రువపత్రాల పరిశీలన ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

స్థాయి పోస్టులు కలిసి 1650 పోస్టులకు సంబంధించి మొదటి రోజు 932 మంది అభ్యర్థుల్ని పిలిచారు. మొదటి రోజు పిలిచిన అభ్యర్థులు అందరికీ వెరిఫికేషన్ పూర్తయ్యే వరకూ అర్ధరాత్రి వరకూ దాకా పట్టినా పూర్తిచేస్తామని అధికారులు తెలిపారు. రాత్రి 9 గంటల సమయానికి 850 మందికి పూర్తి చేశారు. కాగా శుక్రవారం మరో మిగిలిన 718 మందికి పరిశీలన చేపట్టనున్నారు.

పురుగు మందు డబ్బాలతో ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

బార్గవరెడ్డి, నాయకులు కె.పురుషోత్తం, కె.విజయ్ భాస్కర్‌రెడ్డి వీరికి మద్దతు తెలిపారు. అంబటి రాంబాబు, సుధీర్ భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం హయాంలో నియోజకవర్గంలో 34 మందిని షిఫ్ట్ ఆపరేటర్లుగా నియమితులయ్యారని, వీరిలో 19 మందిని కూటమి ప్రభుత్వం తొలగించిందని చెప్పారు. వారి స్థానంలో మళ్లీ 19 మందిని నియమించారని, వారి నుండి రూ.95 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. తొలగింపునకు గురైన వారికి ఆందోళనకు తాము అండగా ఉంటామన్నారు.

భారాలేస్తే గుణపాఠం తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

పోరాటంలో అశువులు బాసిన విష్ణువర్ధన్‌రెడ్డి, రామకృష్ణ, బాలస్వామి చిత్రపటానికి వామపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గుంటూరులో కార్యక్రమానికి సిపిఎం, సిపిఐ నగర కార్యదర్శులు కె.నళినీకాంత్, ఎ.అరుణ్‌కుమార్, నరసరావుపేటలో కార్యక్రమానికి సిపిఎం మండల కార్యదర్శి డి.శివకుమారి అధ్యక్షత వహించారు. గుంటూరులో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, నరసరావుపేటలో సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ప్రపంచ బ్యాంకు సంస్కరణల్లో భాగంగా విద్యుత్ రంగాన్ని ప్రైవేటుపరం చేయటానికి చంద్రబాబు ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలకు వ్యతిరేకంగా 2000 సంవత్సరంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించారని, ఆగస్టు 28న చలో హైదరాబాద్ సందర్భంగా పోలీసులు ఆందోళణ చేస్తున్న ప్రజలపై పాశవికంగా కాల్పులు జరిపిందని, ముగ్గురు చనిపోయారని, వేలాది మందికి గాయపడ్డారన్నారు. సంస్కరణలు సానుకూల ఫలితాలు ఇచ్చాయని ప్రభుత్వం చెబుతోందని, ప్రజలపై భారాలు వేయటమే సానుకూల ఫలితాలా? అని ప్రశ్నించారు. ప్రజల ఓట్లతో అధికారం చేపట్టి, ప్రజలపై భారాలు వేసి, అదానీ, షిర్డిసాయి కంపెనీలతో ఒప్పందాలు చేసుకొని, రూ.వేలాది కోట్లు వారికి కట్టబెడుతోందన్నారు. ప్రజలకు ఉపయోగం లేని సంస్కరణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు ఇప్పటికే అనేక భారాలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ భారాలు మోపారన్నారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టమని చెప్పిన నారా లోకేష్ ఇప్పుడు ఎక్కడున్నాడని ప్రశ్నించారు. తక్షణమే సెకీ ఒప్పందాన్ని రద్దు చేసి, స్మార్ట్ మీటర్లు ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అమరవీరుల త్యాగం వృథా కాకూడదని, విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా

గుంటూరులో విద్యుత్ అమరవీరుల చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఉద్యమించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. గుంటూరు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మల్యాద్రి, సిపిఐ ఎంఎల్, ఎంసిపిఐ యు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు నాయకులు యు.నాగేశ్వరరావు, నాగలక్ష్మి, కోటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు ఎస్.భావన్నారాయణ, బి.ముత్యాలరావు, ఎం.ఎ.చిష్టీ, సుధాకిరణ్, అరుణ, బి.లక్ష్మణరావు, వి.రాధాకృష్ణమూర్తి పాల్గొన్నారు. నరసరావుపేటలో సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.ఆజనేయులు నాయక్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు, ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి రెడ్ బాషా, సిపిఐ (ఎంఎల్) జిల్లా కార్యదర్శి తోట ఆంజనేయులు, ప్రగతిశీల కార్మిక సమాఖ్య నాయకులు కె.ఏడుకొండలు,కుల నిర్మూలన పోరాట సమితి నాయకులు కృష్ణ, పిడిఎం రాష్ట్ర నాయకులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడారు. సిపిఎం నాయకులు షేక్. సిలార్ మసూద్, సయ్యద్ రబ్బాని, కె.రామారావు, ఎం.ఆంజనేయులు, సుభాష్ చంద్రబోస్, బి.నాగేశ్వరరావు, ఎం.రాంబాబు, యు.రంగయ్య, సిహెచ్ సత్యనారాయణ రాజు, వెంకట్ పాల్గొన్నారు. గుంటూరు రూరల్ మండలం, జొన్నలగడ్డలో విద్యుత్ పోరాట అమరవీరుల సంస్మరణ కార్యక్రమం నిర్వహించారు. గ్రామప్రజలతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కె.అజయ్‌కుమార్ మాట్లాడారు. ఐ.రామారావు, జె.కోటిరెడ్డి, ఐ.నాగేశ్వరరావు, వి.సాంబిరెడ్డి, వి.కోటిరెడ్డి, వి.వెంకటరెడ్డి పాల్గొన్నారు.

వినాయక చవితి పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

వినాయక చవితి సందర్భంగా సీనియర్ టిడిపి నాయకులు సేవారత్న మునగపాటి హనుమంతరావు జ్ఞాపకార్థం వారి కుమారులు టిడిపి యువ నాయకులు మునగపాటి ప్రసన్న వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం మిద్దె సెంటర్లో గల వినాయకుడు దేవస్థానం వద్ద వినాయక పుస్తకాలను, అగరబత్తులు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రసన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో మునగపాటి నాగరాజు, మునగపాటి

పూర్ణచంద్రరావు, భాష, ఆలీ, శంకర్, సుబ్బారావు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పుష్కలంగా యూరియ లభ్యం

ప్రజాశక్తి-తెనాలిరూరల్

పట్టణంలో పలు ఎరువుల దుకాణాల్లో తెనాలి తహశీల్దార్ కె వి గోపాలకష్ణ తనిఖీలు నిర్వహించారు. స్థానిక మారిస్ పేటలో ఎరువులు షాపులను పోలీస్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి సంయుక్తంగా తనిఖీలు చేశారు. దుకాణాల్లో స్టాక్ లిస్టులు, గోడౌన్లల్లో ఎరువులను పరిశీలించారు. తహసీల్దార్ గోపాలకష్ణ మాట్లాడుతూ మండలంలో ఎరువుల కొరత లేదని, రైతులకు అవసరమైన డీఏపీ, యూరియా పుష్కలంగా ఉన్నట్లు తెలిపారు. త్రీ టౌన్ రమేష్ బాబు మాట్లాడుతూ ఎరువుల సరఫరాలో కత్రిమ కొరత సష్టించినవారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఎరువులు ఎంఆర్పి కన్నా ఎక్కువ ధరలకు విక్రయిస్తే లైసెన్సులు రద్దు చేస్తామని వ్యవసాయాధికారి కె సుధీర్ బాబు తెలిపారు.

మహారాజశ్రీ గౌరవ అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు :: నర్సరావుపేట

ఐ.పి. నెం.2/2024

బాపనపల్లి రామలింగేశ్వరరావు ....పిటీషనర్

వర్సెస్

టు :

R28) సి.హెచ్. షణ్ముఖ, ప్రొ॥ విన్సన్ మెడిల్యాబ్స్, షాపునెం.11, బి.కె.కాంప్లెక్స్, డ్రీమ్ హౌస్ ఎదురు, అపార్ట్మెంట్ వెనుక, సాయిబాబా గుడి వెనుక, నరసరావుపేట-522 601, పల్నాడు జిల్లా, (సెల్ నెం. 8897411969) .....10వ రెస్పాండెంటు

పైన తెలిపిన కేసును పిటీషనరు మీరు మరికొందరిపై దాఖలుచేసి మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు కోర్టుద్వారానూ, పోస్టల్ ద్వారానూ పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. ఇట్టి స్థితిలో శ్రీ కోర్టువారు ఈ ప్రకటన ద్వారా నోటీసు మీకు తెలియపరచవలసినదిగా ఆదేశించి, సదరు కేసును ది.23-09-2025కు వాయిదా వేసివున్నారు. కనుక పైన తెల్పిన తేదీన ఉదయం 10.00 గం.లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు కేసును మీ పరోక్షములో తీర్మానము చేయబడును.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

చిలకలూరిపేట

తేది:28-08-2025

ఇట్లు,

నక్కా రమేష్ బాబు, శ్రీమతి కోటేశ్వరమ్మ,

పిటీషనరు తరపు న్యాయవాదులు,

చిలకలూరిపేట

సెల్ నెం. **9848850512, 9441276128**

గంజాయి విక్రయిస్తున్న ఐదుగురు అరెస్ట్

1150 గ్రాముల గంజాయి స్వాధీనం

వివరాలు వెల్లడిస్తున్న సిఐ

ప్రజాశక్తి - తెనాలి

గంజాయి విక్రయిస్తున్నారన్న సమాచారంతో త్రీటౌన్ పోలీసులు దాడి చేసి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 1150 గ్రాములు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టణ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో గురువారం సిఐ ఎస్.రమేష్ బాబు వెల్లడించిన వివరాల ప్రకారం బాలాజీ రావుపేటలో డాక్టర్ మస్తానమ్మకు చెందిన ఖాళీ స్థలంలో కొందరు గంజాయి చేయిస్తున్నట్లు సమాచారం రావడంతో సీఐ ఎస్ రమేష్ బాబు సిబ్బందితో దాడి చేశారు. ఘటనా స్థలంలో మహేంద్ర దేవ్ కాలనీకి చెందిన పాలడుగు బాలకృష్ణ, గంగానమ్మపేటకు చెందిన సయ్యద్ ముజాయిద్, వేమూరు మండలం పెరవలి గ్రామానికి చెందిన పోతార్లంక కార్తీక్, బాలాజీ రావు పేటకు చెందిన యలవర్తి శివకుమార్, చెంచుపేటకు చెందిన షేక్ సమీర్ హుస్సేన్ ను అదుపులోకి తీసుకొని, వారి నుంచి 1150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితులలో పాలడుగు బాలకృష్ణ, సయ్యద్ ముజాయిద్ ఇరువురు ఒరిస్సా రాష్ట్రంలోని పాకాల గ్రామం నుంచి తక్కువ ధరకు గంజాయి కొనుగోలు చేసి, మిగిలిన నిందితులతో కలిసి తెనాలి పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. గంజాయి సేవించినా, క్రయవిక్రయాలు జరిపినా కఠిన చర్యలు ఉంటాయని సిఐ హెచ్చరించారు. గంజాయికి బానిసలైనట్లు తెలిసి తల్లిదండ్రులు మిన్నకుండరాదని, పోలీసుల దృష్టికి విషయాన్ని తీసుకువస్తే వారికి కౌన్సిలింగ్ నిర్వహించి, అవసరమైతే రిహాబిలిటేషన్ సెంటర్లకు కూడా పంపనున్నట్లు చెప్పారు. సమావేశంలో ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

268వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి - తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు గురువారం నాటికి 268వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు, యూనియన్ కార్యదర్శి కే స్టీవెన్, తుపాకుల నాగేశ్వరావు, వై. సాంబశివరావు ప్రారంభించారు. దీక్షలలో వై.రమాదేవి, ఈ శరమ్మ, వి.రిబ్కా, డి.సువర్ణకుమారి, ఉప్పు కాసమ్మలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు ఎం.ఆశీర్వాదం, ఎన్.సుబ్బారావు, షేక్ బాషా, కృష్ణమూర్తి, డి.నాగేశ్వరావు, డి మాణిక్యారావు, ఖాసీం,వై సుబ్బారావు, ఈ నరసింహారావు మహిళలు ఎం.శివకుమారి, డి.నాగమల్లీశ్వరి పాల్గొన్నారు.

తుళ్లూరు సొసైటీ అధ్యక్షుడు ఇందుర్తి నరసింహారావు ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-తుళ్లూరు

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం గురువారం జరిగింది. ఛైర్మన్గా ఇందుర్తి నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. డైరెక్టర్లుగా జమ్ముల అనీల్, పాటిబండ్ల జయకఅష్ణ చేత సొసైటీ సెక్రటరీ కిషోర్ ప్రమాణస్వీకారం చేయించారు. నూతన కార్యవర్గాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు మూల్పూరి నరేష్, గ్రామ అధ్యక్షుడు కాటా అప్పారావు, బండ్ల శ్రీనివాసరావు శాలువా కప్పి సన్మానించారు.

యర్రబాలెంలో పట్ట పగలే చోరీ

ద్విచక్ర వాహనం, వెండి కుందులు, రూ.15వేల నగదు మాయం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

మంగళగిరి -తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి యర్రబాలెంలో పట్ట పగలే చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలిలా ఉన్నాయి. యర్రబాలెం లోని నోరి వారి వీధికి చెందిన ఫణి శ్రీరామ్ చిట్స్లో ఉద్యోగిగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. బుధవారం వినాయక చవితి పండుగ కావడంతో ఇంటి తలుపులకు తాళాలు వేసి ఫణి భార్యతో విజయవాడలోని తన తల్లిదండ్రుల నివాసానికి వెళ్లారు. అదే రోజు రాత్రి తిరిగి ఇంటికి వచ్చారు. తలుపు తాళాలు పగులగొట్టి ఉండటంతో పాటు ఇంటి ఆవరణలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనం మాయమైంది. లోపలికి వెళ్ళి చూడగా దేవుడి గదిలోని రెండు వెండి దీపపు కుందులతో పాటు హ్యాండ్ బ్యాగ్ లోని రూ.15వేల నగదు మాయమైంది. దీంతో బాధితుడు ఫణి మంగళగిరి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు చేపట్టారు.

వరుసగా ద్విచక్ర వాహనాలు చోరీలు...

మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి యర్రబాలెంలో గత కొన్ని రోజుల వ్యవధిలో మూడు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. యర్రబాలెం కు చెందిన తాడేకోరు రమేష్ బాబు ద్విచక్ర వాహనం చోరీకి గురైంది. యర్రబాలెం జానకీ అమ్మ వారి ఆలయం ప్రాంతానికి చెందిన మల్లేష్ ఇంటి ఎదుట రోడ్డుపై పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని గుర్తు తెలియని దుండగులు చాకచక్యంగా దొంగిలించుకుని పారి పోయారు. తాజాగా నోరి వారి వీధికి చెందిన ఫణి నివాసంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాన్ని సైతం దుండగులు మాయం చేశారు. దీంతో పలువురు వాహనదారులు, స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

యూరియా కొరతపై రాష్ట్రప్రభుత్వం కేంద్రంతో పోరాడాలి

ప్రజాశక్తి - పొన్నూరు

అందే దిలీఫ్

రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరతతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని, రాష్ట్రానికి కావాల్సిన యూరియా కేటాయించేవరకు కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీలేని పోరాటం చేయాలని పొన్నూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అందే దిలీప్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా యూరియా కొరత సమస్య తో రైతాంగం సతమతమౌతున్న నేపథ్యంలో దిలీప్ మాట్లాడుతూ - గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈ ఖరీఫ్ సీజన్లో యూరియా కొరత రాష్ట్రవ్యాప్తంగా రైతాంగాన్ని నైరాశ్యంలోకి నెట్టిందని అన్నారు. ఖరీకు పూర్తిగా సన్నద్ధంగా ఉన్నామన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ, తీరా రైతులు పంట వేసాక అటు సాగు నీరు అందక ఇటు యూరియా కొరతతో సతమతమౌతున్నారని తెలిపారు. కాగా ఒక్క ఆగస్టు నెలకు రావాల్సిన 80 వేల మెట్రిక్ టన్నుల కేటాయింపులు ఇప్పటికే జరగక యూరియా కొరత ఏర్పడిందని, అటు ప్రైవేట్ షాపుల్లో కూడా యూరియా నిల్వలు లేక రైతులు పూర్తిగా నష్టపోయారని అన్నారు.

ప్రతి ఏటా ముంపునకు గురి కావాల్సిందేనా..

తెగిపోయిన వంతెన

ప్రజాశక్తి - చేబ్రోలు

ప్రతి ఏటా తమ పొలాలు ముంపునకు గురి కావాల్సిందేనా అని మండలంలోని రైతులు వాపోతున్నారు. గత 50 ఏళ్లుగా పంట పొలాలకు నీరు అందించే పంట కాలువలు లేక గుంటూరు నుండి వచ్చే మురుగునీటితో ఆయిల్ ఇంజన్ల సహాయంతో వ్యవసాయం చేసుకుంటున్నామని, అదే మురుగు కాలవ అధిక వర్షాలపడినప్పుడల్లా వరద వచ్చి ముంచెత్తుతున్నాయని వాపోతున్నారు. కనీసం అధికారులు కట్టించుకోవడం లేదని తెలిపారు. ప్రభుత్వం స్పందించి పెద్ద వడ్లపూడి హై లెవెల్ ఛానల్ ద్వారా సాగునీరు అందించే అవకాశం ఉన్నందున అధికారులు ఆ విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. సాగునీటి సమస్య పరిష్కారం కోసం అధికారులు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చి ఎదురుచూపులు చూస్తున్నారు. అధిక వర్షాలు పడినప్పుడల్లా ఈ ప్రాంతంలోని ఐదు గ్రామాలకు చెందిన రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మాగాణి పొలాలలో ఏరువాకలో వేసిన విత్తనాలు దుక్కికి నీరు అందక మొలవలేదు. ఇప్పుడు మళ్లీ దుక్కి దున్ని ఎద పెట్టిన విత్తనాలు మొలకెత్తిన కొద్ది రోజులకే అధిక వర్షాలతో ఏర్పడిన వరద వలన పొలాల్లో నీళ్లు నిలిచి పైర్ల మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. ముఖ్యంగా చేబ్రోలు మండలంలోని శలపాడు, శేకూరు, విఎన్ పాలెం గ్రామాలకు చెందిన వరి పొలాలు ప్రతి ఏటా దశాబ్ద కాలం పైనుండే ముంపుకు మునకకు గురవుతూనే ఉన్నాయి. ఈ సంవత్సరం దాదాపు సుమారు 5000 ఎకరాలు ఎదబెట్టిన వరి పైరు దెబ్బతిన్నాయని , శలపాడు రైతులు తమ ఆవేదన వెలిబుచ్చారు. దీనికి సంబంధించి ముంపుకు గురైన ప్రతిసారి రైతులు మండలాధికారులకు రైతు సంఘం నాయకులతో కలిసి వినతి పత్రాలు అందజేస్తున్నారు. కానీ ఇప్పటివరకు ఈ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఈ ఆదివారం ఉదయం నుంచి కురిసిన భారీ వర్షంతో పొలాల రాకపోకలు ఉపయోగించే జాకీర్ వంతెన కొట్టుకుపోయింది రైతులు ఆవేదన చెందుతున్నారు

ఉన్నతాధికారులు పరిశీలించి ఇప్పటికే రెండుసార్లు ఎదబెట్టడంతో ఎకరానికి వ్యవసాయ ఖర్చులు రూ.15000 /- ఎరువులు రూ. 15000/- ఖర్చు అయ్యిందని, ప్రభుత్వం ఆదుకుంటేనే ఇబ్బంది నుంచి బయటపడతామని రైతులు అంటున్నారు. గత పది సంవత్సరాల నుంచి వంతెన శిధిలావస్థకు చేరుకుందని ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకున్నా గాని , మా వేదన అరణ్యరోదనగా మిగిలిపోతుందని ఇక్కడి రైతులు ఆవేదన వ్యక్తపరిచారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెద్ద వడ్లపూడి హై లెవెల్ ఛానల్ ద్వారా సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముంపు నకు గురైన పొలాలను రైతు సంఘ నాయకులు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు, రైతు ఆవేదనను అర్థం చేసుకొని ప్రభుత్వ ఉన్నతాధి, కారుల దృష్టికి తీసుకెళ్లి, నష్టపరి హారాన్ని అందించాలని, ముంపుకు గురవుతున్న పొలాలలో వున్న కాలువల పారుదల సామర్థ్యాన్ని పూర్తి స్థాయిలో విచా రించి భవిష్యత్తులో వరద ఉధఅతి నుంచి రైతులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

మాట్లాడుతున్న పోలీసులు

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : తెనాలి డిఎస్పి బి .జనార్ధన్

ప్రజాశక్తి - పొన్నూరు

సైబర్ నేవరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.. తెనాలి డిఎస్పి బి.జనార్ధన్ పేర్కొన్నారు. పొన్నూరు పట్టణం లోని ఎరుకలవాడ కాలనీలో పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో బుధవారం రాత్రి జరిగిన పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా తెనాలి డీఎస్పీ బి. జనార్ధన్ పాల్గొన్నారు. ప్రజలతో సైబర్ నేరాలు, గంజాయి, మత్తు పదార్థాలు మరియు కొత్త చట్టాల గురించి అవగాహన కలిగించడం జరిగింది .ప్రజలెవరు సైబర్ నేరగాళ్ల వలలో పడి మోసపోకూడదని, గంజాయి మాదకద్రవ్యాలకు బానిసలు కాకూడదని, కాలనీలో ఎలాంటి సాంఘిక కార్యకలాపాలు జరుగుతున్న వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వ వలసినదిగా ఆయన కోరారు. ప్రతి విషయంలోనూ అప్రమత్తత పాటించటం ద్వారా భద్రతకు పెద్దపీట వేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ ఎల్. వీరా నాయక్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వే ట్రాక్ పై గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం

ప్రజాశక్తి - పొన్నూరు

స్థానిక నిడుబ్రోలు లోని రైల్వే ట్రాక్ పై గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మఅతదేహం కలకలం రేగింది. గుర్తుతెలియని వ్యక్తి రైలు ఢీకొని మఅతి చెందాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే విషయం తెలియ రాలేదు. ఈ సంఘటనపై రైల్వే అధికారులు బాపట్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఘనంగా జడ్పీ చైర్ పర్సన్ పుట్టినరోజు వేడుకలు

అన్నదానం చేస్తున్న నాగరాజు తదితరులు

ప్రజాశక్తి - తెనాలి

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ కత్తెర హెని క్రిస్టినా పుట్టిన రోజు వేడుకలను పట్టణ ంలో మాస్ వ్యవస్థాపక అధ్యక్షులు, సేవారత్న సుద్దపల్లి నాగరాజు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత చెంచుపేట మదర్ థెరిస్సా విగ్రహం వద్ద కేక్ కట్ చేసి అభిమానులకు పంచారు. అనంతరం నిర్వహించిన సేవా కార్యక్రమాలలో భాగంగా రైల్వే స్టేషన్ వద్ద శివలింగేశ్వర స్వామి భక్త బృందం కార్యాలయం వద్ద పేదలకు అన్నదానం చేశారు. నాగరాజు మాట్లాడుతూ హెని క్రిస్టీన జెడిసిఎంఎస్ ఛైర్మన్గా ఎంతో బాధ్యతగా పనిచేసి, ప్రస్తుతం గుంటూరు జిల్లా పరిషత్ చైర్పర్సన్గా తన బాధ్యతలు నిర్వహి స్తున్నారన్నారు. టిడిపి సీనియర్ నేత కత్తెర సురేష్ కుమార్ ఆధ్వర్యంలో కుటుంబం యావత్తు ప్రజాసేవలో భాగస్వాము లయ్యారని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొరికపూడి బాలరాజు, కోట్ల దిలీప్, ఆనె రవీంద్ర, ఎస్ఎన్ఆర్ మిత్ర బృందం పాల్గొన్నారు.

యార్డు అభివృద్ధికి తీర్మానాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యాడ్ అభివృద్ధి పనుల కోసం పాలక కమిటి, మరియు మరమత్తు పనుల కోసం తీర్మానాలు చేసినది. ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చిన అనంతరం పనులు చేపడతామని యార్డ్ చైర్మన్ ఉన్నం యూనీస్ తెలిపారు. సిసి రోడ్డు నిర్మాణం కోసం కోటి 87 లక్షలు చైర్మన్ ఛాంబర్ నిర్వహణ మరియు మర మత్తుల కోసం ఆరు లక్షల పదివేలు ఇవ్వాలిన్నారు.ఈ కార్యక్రమంలో యాడ్ సెక్రెటరీ జెవి సుబ్బారావు మరియు పాలక మండలి సభ్యులు పాల్గొన్నారు.

అమరులకు నివాళి.. భారాల ప్రతిఘటనకు ప్రతిన

సత్తెనపల్లి

మంగళగిరి

తాడేపల్లి

తెనాలి

ప్రజాశక్తి - గుంటూరు, పల్నాడు జిల్లా విలేకర్లు

ఆదాని స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా బషీర్ బాగ్ విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమం చేపడతామని వామపక్ష పార్టీలు ప్రతినబూనాయి. ఈ మేరకు గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అనేక చోట్ల వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు గురువారం ప్రతిజ్ఞ చేశాయి. దీంతోపాటు 2000 సంవత్సరం విద్యుత్ పోరాట అమరవీరులైన బాలస్వామి, రామకృష్ణ, విష్ణువర్ధన్‌రెడ్డి సంస్మరణ సభలు నిర్వహించి వారి చిత్రపటాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. ఇందులో భాగంగా **సత్తెనపల్లి** పట్టణం తాలూకా సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షతన సభ జరిగింది. సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడారు. **పెదకాకాని**లోని సుందరయ్య నగర్‌లో సంస్మరణ సభ, అనంతరం ప్రధాన రహదారిపై నిరసన చేపట్టారు. సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజి మాట్లాడారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా మరో విద్యుత్ ఉద్యమం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ, రాష్ట్రంలో టిడిపి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా తప్పుబట్టారు. సత్తెనపల్లిలో సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు శివదుర్గారావు, ఉమశ్రీ, సూర్యప్రకాశరావు, లింగయ్య, ప్రభాకర్, రాజకుమార్, రజిని, సుధా, సాయిబా, హరిపోతురాజు, చంద్రశేఖర్, ఆంజనేయులు, సదానందరావు, వెంకటేశ్వర్లు, సిపిఐ పట్టణ కార్యదర్శి వి.చెన్నకేశవులు పాల్గొన్నారు. పెదకాకానిలో సిపిఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పి.సత్యనారాయణ, సిపిఎం మండల కార్యదర్శి ఎన్.శివాజీ, బాబురావు, శివయ్య, సత్యనారాయణ, నీలాంబరం, రాఘవయ్య, రాము, కుమారి, అగస్టిన్, శ్రీనివాసరావు, లింగారావు, విజయలక్ష్మి, సత్యనారాయణ, పున్నారావు, వెంకటేశ్వరరావు, అప్పారావు, లక్ష్మీకాంతమ్మ, మల్లీశ్వరి పాల్గొన్నారు. **సత్తెనపల్లి మండలం** రెంటపాళ్ల సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ ప్రతిజ్ఞ చేయించారు. నరసింహారావు, రామారావు, అమూల్య పాల్గొన్నారు. **పిడుగురాళ్ల** విద్యుత్ ఉద్యమ అమరులకు నివాళులర్పించారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమణారెడ్డి, సిపిఎం నాయకులు టి.శ్రీనివాసరావు మాట్లాడారు. బాలయ్య, కరీముల్లా, వెంకటేశ్వర్లు, భూలక్ష్మి, వెంకటకృష్ణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు. **అమరావతి**లో నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు, సిపిఎం మండల కార్యదర్శి బి.సూరిబాబు మాట్లాడారు. మొహిద్దీన్ వలి, రాజకుమార్, సత్యనారాయణ, సుబ్రహ్మణ్యం, నాగుల్ పాల్గొన్నారు. **మాచర్ల**లోని అంబేద్కర్ పార్కులో నివాళులర్పించి ప్రతిజ్ఞ చేయగా వామపక్షాలు, ప్రజాసంఘాల నాయకులు మహేష్, నాగేశ్వరరావు, వెంకటేష్, రంగస్వామి, చారమ్మ పాల్గొన్నారు. **నకరికల్లు**లోని అబ్దుల్ కలాం సెంటర్లో ప్రజా సంఘాలు ప్రతిజ్ఞ చేశాయి. పిడిఎం జిల్లా అధ్యక్షుడు మస్తాన్‌వలి, సిపిఎం మండల కార్యదర్శి జి.పిచ్చారావు, సంఘాల నాయకులు బాల, దరియావలి, కోటేశ్వరావు, జాకీర్ హుస్సేన్, కోటేశ్వరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ముప్పాళ్ల** మండలం మాదల, నార్నెపాడులో నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి జి.బాలకృష్ణ, వెంకటరెడ్డి, సాంబశివరావు మాట్లాడారు. జాలయ్య, బ్రహ్మయ్య, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరావు, నాగమల్లేశ్వరరావు, చెన్నారావు, రామారావు పాల్గొన్నారు. **తాడేపల్లి** పట్టణం ఉండవల్లిలో, సుందరయ్య చౌక్, సుందరయ్య నగర్, బోసుబొమ్మ సెంటర్‌లో ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.భాస్కరయ్య, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.రవి, సీనియర్ నాయకులు జె.శివశంకరరావు మాట్లాడారు. ఇమ్మానియేల్‌రాజు, బక్కిరెడ్డి, వెంకటేశ్వరరావు, రామారావు, ఎర్రపీరు, జగదీశ్వర్‌రెడ్డి, రాఘవయ్య, రామకృష్ణ, గాంధీ, పార్థసారథి, మస్తాన్‌రావు, చెంచయ్య, శ్రీనివాసరావు, బాబురావు, బర్నబాసు, సిపిఐ నాయకులు కె.కాశయ్య, సుహాన్, ప్రజా సంఘాల నాయకులు గిరిజ, ఉష, గడ్డన్న, సత్యం, రామారావు, సుధా, ప్రభాకర్ పాల్గొన్నారు. **మంగళగిరి** పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో సిపిఐ, సిపిఎం, సిపిఐ (ఎంఎల్) పార్టీల ఆధ్వర్యంలో సమస్మరణ సభ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం పట్టణ కార్యదర్శి వివి జవహర్లాల్, నాయకులు ఎస్ఎస్ చెంగయ్య, పి.బాలకృష్ణ, బాలాజీ, చంద్రారావు, గణేష్, నాగేశ్వరావు, బ్రాహ్మణి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎ.ప్రభాకర్, మండల కార్యదర్శి జె.జాన్‌బాబు, నాయకులు చిన్ని సత్యనారాయణ, సాంబశివరావు, నాగేశ్వరరావు, సత్యనారాయణ, సిపిఐ (ఎంఎల్) నాయకులు కోటేశ్వరరావు, ఆదినారాయణ పాల్గొన్నారు. **మంగళగిరి రూరల్** మండలం కాజలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు ప్రతిజ్ఞ చేయించి మాట్లాడారు. కోటేశ్వరి, ప్రకాషరావు, రామారావు, మాధవరెడ్డి, గోపాల్‌రెడ్డి, అప్పారావు, శివయ్య, నరసింహారావు, సుమ, ప్రసాద్‌రెడ్డి, జ్యోతి, ఝాన్సీ, అరుణ, సత్యమారెడ్డి, పేరిరెడ్డి, సిపిఐ (ఎంఎల్) నాయకులు కె.కోటయ్య, అంజిరెడ్డి, శ్రీను పాల్గొన్నారు. ఆత్మకూరు గ్రామం నిమ్మగడ్డ రామ్మోహనరావు విజ్ఞాన కేంద్రంలో గడ్డం అజయ్ కుమార్ అధ్యక్షతన సభను నిర్వహించారు. మండల కార్యదర్శి యు.దుర్గారావు మాట్లాడారు. సీతారామాంజనేయులు, రాంబాబు, పద్మనాభశర్మ, సంధ్య, సురేష్, లక్ష్మి, శ్రీను, లక్ష్మి పాల్గొన్నారు. **తుళ్లూరు**లో పిహెచ్‌సి సమీపంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యుత్ అమరవీరులకు నివాళి, ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి, సిపిఐ నాయకులు కె.ఈశ్వరరావు మాట్లాడారు. బాబురావు, ఆంజనేయులు, వెంకటేశ్వరరావు, రామకృష్ణ, జానీ, యాకోబు, నాగుల్ మీరావలి, అనురాధ, జయమ్మ, కోటేశ్వరరావు పాల్గొన్నారు. **దుగ్గిరాల**లోని ప్రజా సంఘాల కార్యాలయంలో సభ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం నాయకులు జె.బాలరాజు మాట్లాడారు. మంచికలపూడి, చిలువూరు, తుమ్మపూడి గ్రామాల్లో ప్రతిజ్ఞ చేశారు. బ్రహ్మేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, యోగేశ్వరరావు, అమ్మిరెడ్డి, కరీముల్లా, చలమయ్య పాల్గొన్నారు. **తాడికొండ**లోని బస్‌స్టాండ్, మోతడకలో నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు భాస్కరరావు, రామారావు, భద్రయ్య, జోషి, శ్రీనివాసరావు, నాగిరెడ్డి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **మేడికొండూరు**, పేరేచర్ల జంక్షన్‌లో విద్యుత్ ఉద్యమ అమరవీరులకు నివాళులర్పించారు. ప్రజా సంఘాల నాయకులు బి.రామకృష్ణ, సాధిక్ మాట్లాడారు. **ఫిరంగిపురం**లోని సొలస బస్టాండ్ సెంటర్, మండలంలోని తక్కెళ్లపాడు, పొనుగుపాడులో సిపిఎం ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి మస్తాన్‌వలి, నాయకులు వెంగళరెడ్డి, లలిత కుమారి, సాంబశివరావు, అచ్చిరెడ్డి, రామాంజనేయరెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్‌రెడ్డి, హనీమిరెడ్డి, రామనాథంరెడ్డి, చౌడారెడ్డి, అంజిరెడ్డి, వెంకటేశ్వరరావు, రాఘవయ్య, కోటేశ్వరరావు, ప్రసాద్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, మూర్తిరావు, ఇబ్రహీం, యేసు, రామారావు, సతీష్,అనోక్, బాలయ్య, సునీత పాల్గొన్నారు. **తెనాలి**లోని అన్నాబత్తుని పుర వేదిక వద్ద సభ, ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం నాయకులు హుస్సేన్‌వలి, కె.బాబు ప్రసాద్ మాట్లాడారు. వివిధ సంఘాల నాయకులు అశోక్ కుమార్, నాగరాజు, ముస్తఫా, పద్మ, ఆదినారాయణ, సుబ్రహ్మణ్యం, దుర్గాప్రసాద్, రాజశేఖర్, ప్రకాష్‌బాబు, శేషగిరిరావు, కె.పిచ్చమ్మ, వెంకన్న, శ్రీధర్, రంగయ్య, మురళీకృష్ణ, కరీముల్లా, కరీం, వాసు, గోపి, సోమమ్మ, సంజీవి, శారమ్మ, శివమ్మ, వీరాంజనేయులు పాల్గొన్నారు. **తెనాలిరూరల్** మండలం గుడివాడ, **కొల్లిపర** మండలం దావులూరులో సిపిఎం సీనియర్ నాయకులు ఎం.శివసాంబిరెడ్డి ప్రతిజ్ఞ చేయించారు. కోటేశ్వరరావు, సుధాకర్, లెనిన్‌బాబు, మోషే, కోటేశ్వరరావు, మాధవరావు, వేగు, వెంకట సుబ్బయ్య, ప్రసాదరావు, ముక్కంటి, బాబురావు, క్రాంతి, మధుసూదన్, విజయరావు, శేఖర్‌బాబు, సుధాకర్, రవి, సంగీతరావు పాల్గొన్నారు. **పొన్నూరు**లోని సిఐటియు కార్యాలయంలో సిపిఎం మండల కార్యదర్శి ఎన్.రమేష్‌బాబు ప్రతిజ్ఞ చేయించారు. రామ్ బ్రహ్మచారి, సెల్వంరాజు, ఆంటోని పాల్గొన్నారు. **చేబ్రోలు**లో విద్యుత్ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలసి నివాళులర్పించారు. సిపిఎం జిల్లా నాయకులు డి.లక్ష్మీనారాయణ ప్రతిజ్ఞ చేయించారు. హనుమంతరావు, మస్తాన్‌వలి, చోటు, మహేంద్ర, మస్తాన్ పాల్గొన్నారు. **పెదనందిపాడు**లోని తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో నివాళులర్పించి ప్రతిజ్ఞ చేశారు. సిపిఎం మండల కార్యరద్శి డి.రమేష్‌బాబు మాట్లాడారు. రామారావు, సుభాని సాహెబ్, వెంకటశివరావు, వెంకటేశ్వర్లు, వెంకట సుబ్బారావు, లక్ష్మి, ఆశీర్వాదం, శేషగిరిరావు, లక్ష్మి పాల్గొన్నారు.

పెదనందిపాడు

తెనాలి మండలం గుడివాడ

సత్తెనపల్లి రూరల్

ముప్పాళ్ల మండలం మాదల

చేబ్రోలు, పొన్నూరు

దుగ్గిరాల

తాడికొండ

ఫిరంగిపురం

మేడికొండూరు, కొల్లిపరలో..

నకరికల్లు

అమరావతి

తుళ్లూరు

మంగళగిరిమండలం కాజా

మాచర్ల

పిడుగురాళ్ల

ట్రంప్ విధానాలతో సంక్షోభంలోకి దేశ ఆర్థిక పరిస్థితి

సిపిఎం పల్నాడు జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ట్రంప్ ప్రతిపాదించిన పన్నులపై అమెరికా-ఇండియా ప్రతినిధుల మధ్య జరుగుతున్న చర్చలు ఎంత మేరకు ప్రయోజనం చేకూరుస్తాయో తెలియని పరిస్థితి నెలకొందని 10 రకాల కీలక ఉత్పత్తులు రూ 7 లక్షల కోట్ల విలువైన దిగుమతులపై మోడీఅండతో 60 శాతం పన్నులు విధించిన ట్రంప్ విధానాలతో దేశ ఆర్థిక పరిస్థితి మరింత సంక్షోభంలోకి వెళుతుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య విమర్శించారు. బుధవారం నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అనుముల లక్ష్మీశ్వరరెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో కృష్ణయ్య మాట్లాడారు. పాలు, గోధుమలు, పండ్లు, ఎలక్ట్రానిక్ వంటి కీలక వస్తువులపై పన్నులు పెంచడం దేశ ఆర్థిక పరిస్థితికి ప్రమాదకరమన్నారు. ఇప్పటికే వ్యవసాయం సంక్షోభంలో ఉందని మోడీ-ట్రంప్ విధానాలతో కోలుకోలేని సంక్షోభం లోకో నెట్టివేయబడుతుందన్నారు. దేశంలో గత 10 ఏళ్లలో 300 లక్షలు బేళ్ల పత్తి ఉత్పత్తి అయితే గత ఏడాది 100 లక్షల బేళ్ల ఉత్పత్తి లభించిందని సిసిఐ కొనుగోలు కేంద్రాల ద్వారా ఆ మొత్తాన్ని క్వింటాకు రూ 10 వేలకు కొనుగోలు చేయాలన్నారు. దేశ ఆర్థిక పరిస్థితిని, భారత ఉత్పత్తులను కాపాడేందుకు గోడలా నిలబడతానని చెబుతున్న మోడీ కనీసం తడిక మాదిరి కూడా నిలబడటం లేదని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ట్రంపు విధిస్తున్న పన్నులకు అండగా ఉన్న మోడీని కూటమిలో భాగస్వామి అయిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోడీ విధానాలను ప్రశ్నించాలన్నారు. యూరియా ఉత్పత్తి 10 నుండి 20 శాతం తగ్గించాలని కేంద్రం చూస్తుందని ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో రైతులు ఆయా పంటలను కాపాడేందుకు యూరియా కోసం ఆందోళన నెలకొందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు అందించకపోతే దేశ వ్యాప్తంగా ఆర్థిక ఆహార సంక్షోభం ఏర్పడుతుందన్నారు. సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడుతూ పల్నాడు జిల్లాలో ఉన్న 149 ఎత్తిపోతల పథకాలలో 80 పథకాలు మరమ్మతులకు గురై ఆగిపోయాయని వీటికి నిధులు కేటాయించి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. పులిచింతల ప్రాజెక్టు కట్టిన తరువాత కృష్ణా నది పరివాహక ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన లిఫ్టులు సొసైటీల ద్వారా నడుపుతామని చెప్పి ఆచరణలో మాత్రం ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు ఎకరాకు రూ 2 వేలు నుండి రూ 5 వేలు వరకు వసూలు చేయడం దుర్మార్గమన్నారు. దేశానికి వెన్నుముక అయినా వ్యవసాయ రంగాన్ని పాలకవర్గాలు ప్రోత్సహించాల్సి ఉండగా రైతులు నీటిని కొనుగోలు చేసి సాగు చేయాల్సిన పరిస్థితి పాలకులు తీసుకువచ్చారని, ఎత్తిపోతల పథకాలను ప్రయివేటు వ్యక్తులకు అప్పగించరాదన్నారు. వరికపూడిసెల నిధులు కేటాయించకుండానే పనులు ప్రారంభిస్తున్నామని పల్నాడు జిల్లా అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్, మాచర్ల వినుకొండ ఎమ్మెల్యేలు ప్రకటించడం ప్రజలను మభ్యపెట్టడమేనన్నారు. లక్ష ఎకరాలకు సాగు నీరు 100 గ్రామాలకు తాగు నీరు అందించే వరికపూడిసెల ఎత్తిపోతల పథకాన్ని పాలకవర్గాలు నిర్లక్ష్యం చేయడం పల్నాడు ప్రజలకు అన్యాయం చేయడమేనన్నారు. పొగాకు సాగు చేయొద్దని చెప్పిన అధికార యంత్రాంగం ఏ పంటను వేయాలో ఏ పంటకు మద్దతు ధర ఇస్తారో చెప్పాలన్నారు. వర్షాకాలం నేపథ్యంలో గ్రామాలలో పారిశుధ్యం లోపించిందని దీనికి ఎటువంటి నిధులు కేటాయించలేదని దీనిపై గ్రామ ప్రజలు సర్పంచ్ లను, పంచాయతీ కార్యదర్శులను ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితి నెలకొందన్నారు. టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు అందజేసి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, వై రాధాకృష్ణ, ఎస్.ఆంజనేయులు నాయక్, జిల్లా కమిటీ సభ్యులు డి శివకుమారి,పి.వెంకటేశ్వర్లు,బి వెంకటేశ్వర్లు, జి.బాలకృష్ణ,పెద్దిరాజు,తాత్విక్, టి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వి.కృష్ణయ్య

ప్రకాశం బ్యారేజీ వద్దకు మళ్లీ వరద నీరు

ప్రజాశక్తి- తాడేపల్లి

గత రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాల వల్ల ప్రకాశం బ్యారేజ్ కి కృష్ణానది మరల వరద పోటెత్తింది. గురువారం బ్యారేజ్ వద్దకు మూడు లక్షల,97 ఏడు వేల, 250 క్యూసెక్కుల వరద నీరు రుచి చేరుతుంది. మ్యారేజ్ కి ఉన్న 70 గేట్లలో 60 గేట్లు ఎత్తి దిగువకు అంతే నీటిని సముద్రంలో విడుదల చేస్తున్నారు. వివిధ పంట కాలువలకు 8540 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటి మట్టం ఉంది. మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. నదీ పరివాహక ప్రాంతంలో నివాసం ఉంటున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎన్‌డిఆర్ఎఫ్, ఎస్‌డిఆర్ ఎఫ్, రెవెన్యూ, పోలీస్ అధికారు లు సూచించారు.

సాగర్‌కు కొనసాగుతున్న వరద

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ జలాశయానికి 246410 క్యూసెక్కుల నీరు వచ్చి చేరటంతో నాగార్జునసాగర్ ప్రాజెక్టు సిబ్బంది నాగార్జునసాగర్ లోని 26 క్రస్ట్ గేట్ల ద్వారా దిగువనకు నీటిని విడుదల చేస్తున్నారు. 26 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి దిగువకు 201318 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మొత్తం ఔట్ ఫ్లోగా 246410 క్యూసెక్కుల నీరు విడుదల. కుడి కాలువకు 9019 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రానికి 33373 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసికి 2400 క్యూసెక్కులు, వరద కాలువకు 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.60 అడుగులు కాక ఇది 303.4310 టీఎంసీలకు సమానం. సాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 .00 అడుగులు.

గుంటూరులో జోరువాన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బంగాళాఖాతంలో అల్పపీడనం కారణంగా జిల్లాలో బుధవారం భారీ వర్షం కురిసింది. ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటలకు ఎడతెరపి లేకుండా వర్షం కురవడంతో పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. వినాయకచవితి పండగ వేడుకులకు వర్షం ఆటంకం కల్గించింది. గుంటూరులో పలు ప్రాంతాల్లో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. డొంకరోడ్డు, కంకరగుంట అండర్ పాస్ వద్ద వర్షం నీరు చేరి వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడ్డాయి. గుంటూరులోని పలు కాలనీల్లోకి వర్షం నీరు చేరింది. స్థానికులు రాకపోకలకు ఆటంకాలు ఏర్పడ్డాయి. పెదకాకాని, గుంటూరు, ప్రత్తిపాడు, తాడేపల్లి,మంగళగిరి, తాడికొండ, తెనాలి, తుళ్లూరు తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. అలాగే మేడికొండూరు, పొనూరులో ఒక మోస్తరుగా వర్షం కురిసింది.

గణపతి ఉత్సవాలకు గట్టుపల్లి విరాళం

ప్రజాశక్తి - చేబ్రోలు

వింద్యశ్రీ, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత మరియు సోలార్క్ టెక్నాలజీస్ డైరెక్టర్ గట్టుపల్లి సుబ్రహ్మణ్యం గుంటూరు పట్టణంలోని వినాయక విగ్రహాలను గురువారం దర్శించారు. ఉత్సవాలకు ఎటి అగ్రహారంలో రూ.25వేలు, రామిరెడ్డినగర్‌లో రూ.35వేలు విరాళంగా నిర్వాహకులకు అందజేశారు. తొలుత మిత్రులు శ్రేయోభిలాషులు అభిమానులతో ద్విచక్ర వాహనాలపై ర్యాలీగా గణపతి వద్దకు గట్టుపల్లి సుబ్రహ్మణ్యం ను వెళ్లారు. గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు గట్టుపల్లిని ఘనంగా సత్కరించారు. మహాగణపతి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఏటేటా గణపతి ఉత్సవాలు ఘనంగా జరగాలని గట్టుపల్లి ఆకాంక్షించారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్సు తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎరువుల దుకాణాల్లో విజిలెన్సు అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి వారు దుకాణాలను తనిఖీ చేశారు. గుంటూరు జిల్లాలో ఈ రోజు ఎరువుల షాపుల నందు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగినది.కాకుమాను మండలం మూడు దుకాణాలను తనిఖీ చేసి యూరియా సరఫరాలో లోపాలను గుర్తించారు. అందుబాటు లో ఉన్న స్టాక్ వివరాలను పరిశీలించారు. యూరియా అక్రమ నిల్వలు ఉంచి కత్రిమ డిమాండ్ సృష్టించే వారిపై తగు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. తొలుత కాకుమాను మండలం వల్లూరులోని సాయి ట్రేడర్స్‌లో అనుమతులు లేని రూ.2.55 లక్షల విలువ కల189 బస్తాలను స్వాధీనం చేసుకుని విక్రయాన్ని నిలిపి వేసి వ్యాపారికి నోటీసులు ఇచ్చారు. అలాగే కాకుమానులోని లక్ష్మి ప్రసాద్ ఫర్టిలైజర్స్‌లో రూ.12,915 విలువకల 21 బస్తాల విక్రయాలునిలిపివేత నోటీసులు ఇచ్చారు. విజిలెన్సు ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్, వ్యవసాయ అధికారి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

బడుగుల అభ్యున్నతికి నారాయణ గురు కృషి

మంత్రి మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మతాన్ని ప్రజాస్వామీకరించిన తత్వవేత్త నారాయణ గురు అని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలిపారు. గురువారం నారాయణ గురు 171వ జయంతిని పురస్కరించుకొని అరండల్ పేట లోని అమరావతి బుక్ హౌస్ లో జయంతి సభ జరిగింది. ఈ సభకు చారువాక యువజన సంఘం అధ్యక్షులు చిన్నం డేవిడ్ విలియం అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ప్రజల మత విశ్వాసాలను పరిగణలోకి తీసుకొని గుడిని బడి వ్యాపార కేంద్రాలుగా తీర్చిదిద్ది అట్టడుగు కులాలను అభివృద్ధిలోకి తీసుకువచ్చిన ఘనత నారాయణ గురుదేనన్నారు. శంకరాచార్య అద్వైతాన్ని తీసుకొని వైకో పోరాటాన్ని విజయవంతం చేశారని గుర్తు చేశారు. ఆయన మతం ద్వారా సమాజాన్ని ప్రజాస్వామీకరించేందుకు కృషి చేశారని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ మూకిరి సుధ, పిపి మండల్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ తమతా కోటేశ్వరరావు, హైకోర్టు న్యాయవాది సంజీవరెడ్డి మార్పుల, భీమ్ సేరా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపూటీలాంబరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్

నేటి నుండి పశు బల ప్రదర్శన పోటీలు

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజక వర్గ కేంద్రంలో శుక్రవారం నుండి రాష్ట్ర స్థాయి పశు బల ప్రదర్శన స్థానిక శాసన సభ్యులు బుర్ల రామాంజనేయులు చేత ప్రారంభిస్తున్నట్లు నందమూరి తారక రామారావు మెమోరియల్ పశు బల ప్రదర్శన కమిటీ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం తెలుగుదేశం పార్టీ మరియు జనసేన పార్టీ మరియు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీల్లో ఎన్ఇసి విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలకు (ఎన్ఈసి) చెందిన సిహెచ్.మారుతి శ్రీనివాసరాజు రాష్ట్రస్థాయి యోగాసన పోటీలలో సీనియర్ విభాగంలో ప్రతిభ కనపరచి ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వెస్ట్ గోదావరి యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 21, 24 తేదీలలో తాడేపల్లి గూడెంలోని సరస్వతి విద్యాలయ స్కూల్ లో నిర్వహించిన 6వ ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ యోగాసనా స్పోర్ట్స్ ఛాంపియన్షిప్ లో మారుతి శ్రీనివాసరాజు సుపైన్ ఇండివిడ్యువల్ ఈవెంట్ లో ద్వితీయ, ఆర్టిస్టిక్ పెయిర్ ఈవెంట్ లో తృతీయ స్థానం కైవసం చేసుకున్నట్లు తెలిపారు. శ్రీనివాసరాజును కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు, వైస్ చైర్మన్ ఎం.ఎస్. చక్రవర్తి, కళాశాల సెక్రెటరీ మిట్టపల్లి రమేష్ బాబు ఘనంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల డీన్ డాక్టర్ శర్మ, కళాశాల ఏవో డాక్టర్ ఐ. శ్రీధర్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్. కష్ణారెడ్డి, ఎస్. ఆంజనేయులు పి. విజయ్ కుమార్ లు పాల్గొన్నారు.

చేబ్రోలు జెడ్‌పి విద్యార్థులకు స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డు

ప్రజాశక్తి - చేబ్రోలు

క్రీడల్లో నారాకోడూరు విద్యార్థులు ప్రతిభ చాటారు. వరుసగా మూడోసారి స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డుకు తమ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు తెలిపారు. రాష్ట్రస్థాయిలో , జాతీయస్థాయిలో హ్యాండ్ బాల్ ఆటలో ప్రదర్శించిన ఉత్తమ నైపుణ్యాలకు గాను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాకోడూరు జిల్లాస్థాయి స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డుకి ఎంపిక కావడం జరిగిందని తెలియజేశారు. పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి వెంకటేశ్వరరావు మరియు ఎన్ ఉమా మహేశ్వరి విద్యార్థులకు హ్యాండ్ బాల్ లో ప్రతిభను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇచ్చారని అన్నారు. జాతీయస్థాయి హ్యాండ్ బా ల్ బాల్ లో ఆంధ్రప్రదేశ్ తరఫున ప్రాతినిథ్యం వహించి క్రీడలో ప్రతిభ ప్రదర్శించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి సి వి రేణుక చే ఆగస్టు 29 జాతీయ క్రీడా దినోత్సవం ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం పురస్కరించుకొని అవార్డును ప్రశంసా పత్రము గుంటూరులో తీసుకోనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా క్రీడా ప్రదర్శన చేసిన విద్యార్థులను క్రీడాకారులను శిక్షణ ఇచ్చినటువంటి వ్యాయామ ఉపాధ్యాయులను ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం యాజమాన్య కమిటీ చైర్మన్ వి గోపినాథ్ అభినందించారు.

తుది నిర్ణయం వచ్చే వరకు యధావిధిగా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఎన్టీఆర్ భరోసా పింఛను అర్హత నోటీసులు అందుకున్న వారు తమ పరిధిలో గల ఎంపిడిఓ కార్యాలయంలో అప్పీలు సమర్పించుకునే అవకాశం ఇంకా ఉందని, ఇప్పటికే అప్పీలు చేసుకున్న వారికి తుది నిర్ణయం పొందే వరకు పింఛన్లు ఎటువంటి అంతరాయం లేకుండా యధాతథంగా కొనసాగుతాయని జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్ తెలిపారు. అదేవిధంగా, తాత్కాలిక వికలాంగత్వం సర్టిఫికెట్లు కలిగిన అర్హులకు కూడా పింఛన్లు పంపిణీ చేయబడుతాయని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ గురువారం అమరావతి నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సూరజ్, ఇతర అధికారులు కలెక్టరేట్ నుండి పాల్గొన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పింఛను అనర్హత నోటీసులు అందుకున్న వారు మండల అభివృద్ధి కార్యాలయాల్లో అప్పీలు సమర్పించిన పక్షంలో, తుది నిర్ణయం వచ్చే వరకు పింఛన్ల చెల్లింపులో ఎలాంటి అంతరాయం ఉండదని స్పష్టం చేశారు. అదేవిధంగా, జిల్లా వ్యాప్తంగా భూగర్భ జలాల పునరుద్ధరణ కోసం పైకప్పు వర్షపు నీటి సేకరణ వ్యవస్థలు, చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, రీచార్జ్ పిట్‌లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సేవా కేంద్రాల ద్వారా అర్హులైన రైతులకు యూరియా సరఫరా చేయడం, అలాగే పీఎం కుసుమ్ పథకంలో 10 మెగావాట్ల సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్లాంట్ల కోసం అవసరమైన భూమిని గుర్తించి త్వరితగతిన చర్యలు చేపట్టాలని సూచించారు.

జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే ధనుంజయ్

పాడిరైతుకు బోనస్ అందిస్తున్న దృశ్యం

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి సంఘం డెయిరీ కృషి

ప్రజాశక్తి - మాచర్ల రూరల్ :

పాడి రైతుల ఆర్థికాభివృద్ధికి సంఘం డెయిరీ కృషి చేస్తోందని గురజాల సంఘం డైరీ డైరెక్టర్ పి. శ్రీనివాసరావు అన్నారు. గురువారం మాచర్ల మండలం గన్నవరం గ్రామంలో 2024- 2025 సంవత్సరానికి పాడి రైతులకు బోనస్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డైరీ మేనేజర్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధికి సంగం డెయిరీ ఎంతో కృషి చేస్తుందని, అందులో భాగంగా ప్రతి సంవత్సరం పాడి రైతులకు ప్రతి వంద రూపాయల పాల ఉత్పత్తికి 6.5 రూపాయల బోనస్ పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ, పశు వైద్యులు డాక్టర్ రవితేజ, సూపర్వైజర్ శివ, మట్టారెడ్డి, కందుల రామకృష్ణారెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి - మాచర్ల :

మొక్కలు నాటుతున్న సభ్యులు

కాలుష్యాన్ని తగ్గించేందుకు మొక్కలు నాటి ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగమవ్వాలి రోటరీక్లబ్ అధ్యక్షులు తుమ్మల సత్యప్రసాద్ అన్నారు. 3150 రోటరీ డెసిగ్నేషన్ డే ను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ వైద్యశాల నందు 100 మొక్కలను నాటారు. మాచర్ల చుట్టు పక్కల గ్రామాల్లో ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తూ, సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న రోటరీ క్లబ్ సేవా కార్యక్రమాలను పట్టణ ప్రజలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, కోశాధికారి యనమదల వెంకట్రామయ్య, సభ్యులు డాక్టర్ రామకోటయ్య, నాగూర్ వలి, సిద్ధం రాజు, రామ్మూర్తి, శంకర్ సత్యనారాయణ, గుండా నాగేశ్వరరావు, పోలూరు శ్రీను, మేడం నాగేశ్వరరావు, తిర్లికా శ్రీనివాసరావు, ఎస్.నరసింహారావు, జెవికెఎస్ ప్రసాద్, చెరుకూరి నరసింహారావు, లీలా ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

బాల్య వివాహాలను ప్రోత్సహించవద్దు

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస రావు

ప్రజాశక్తి - రెంటచింతల

చిన్నారులను బాగా చదివించాలని, బాల్యవివాహాలు చేయొద్దని, ప్రోత్సహించవద్దని అలా చేస్తే వారి జీవితాలు అంధకారంగా మారతాయని గురజాల సీనియర్ సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక రేగుల మాన్యంలో మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ ప్రియదర్శిని నేతఅత్వంలో బాల్య వివాహాల వలన కలిగే అనర్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ బాల్యంలో పెళ్లిళ్ల కన్నా చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే వారి భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. డాక్టర్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల వచ్చే ఆరోగ్యకరమైన అనర్ధాలను వివరించారు. బార్ అసోసియేషన్ ప్రెసెంట్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ ఫోక్స్ చట్టం గురించి ఈ సందర్భంగా వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాది ప్రభుదాసు, జానీ బాషా, మణిదీప్, ఎంఈఓ శివనాగేశ్వరరావు ,సిడిపిఓ సూపర్‌వైజర్ జ్యోతి, సిబ్బంది పాల్గొన్నారు.

సూపర్ సిక్స్.. సూపర్ హిట్ : చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

మాట్లాడుతున్న చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు

సూపర్‌సిక్స్ పథకాలు సూపర్‌హిట్ చేయడంతో దేశంలోని అన్ని రాష్ట్రాల చూపు ఏపీవైపే నిలిచిందని ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పురపాలక సంఘం కార్యాలయం వద్ద శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన బస్ షెల్టర్‌ను శివశక్తి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఎండీ, శివశక్తి ఫౌండేషన్ డైరెక్టర్ గోనుగుంట్ల హరీశ్, సత్యకృష్ణ దంపతులు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ విద్యార్థులు, ప్రయాణీకుల అవసరాలు దఅష్టిలో పెట్టుకుని బస్ షెల్టర్లను నిర్మించామన్నారు. వీటితో పాటు భవిష్యత్‌లో పీ-4 ద్వారా దత్తత తీసుకున్న 100బంగారు కుటుంబాల పిల్లలు అందర్నీ బాగా చదివిస్తామన్నారు. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలంతా సంతోషంగా ప్రయాణాలు చేస్తు న్నారని, పింఛన్ల పెంపుతో అన్ని విభాగాల వారు లబ్ది పొందుతున్నారని తెలిపారు. జీవీ తనయుడు హరీష్ మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ ద్వారా వినుకొండ పట్టణంలో బస్ షెల్టర్ ప్రారంభించడం సంతోషంగా అనిపించిందన్నారు. జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు మాట్లాడుతూ ఎలాంటి దురుద్దేశాలు, లాభాపేక్ష లేకుండా జీవీ, లీలావతి దంపతులు అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

మాట్లాడుతున్న ఎంపిపి జైబున్ బీ

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉంచాలి ఎంపీపీ యలవర్తిపాటి షేక్ జైబున్ బీ అన్నారు. సత్తెనపల్లి మండల ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం గురువారం జరిగింది. ఈసందర్భంగా ఎం పీడీవో బండి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సమన్వయంతో అన్ని శాఖల అధికారులు పని చేయాలని కోరారు. ప్రతి నెల మూడవ శనివారం గ్రామాల్లో పారిశుధ్యాన్ని సక్రమంగా ఉంచేందుకు స్వర్ణాంధ్ర - స్వచ్ఛంద్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వైద్య అధికారి గౌతమి మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్య చర్యలు సక్రమంగా ఉంటే ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉంటారని, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు అందుకు తగ్గ చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ భావన మాట్లాడుతూ వ్యాధులను ఎదుర్కొనేందుకు, ప్రజల్లో అవగాహన కల్పించడం కోసం మాన్సూన్ డ్రైవ్ ను చేపట్టినట్లు వెల్లడించారు. ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపిడిఓ షేక్ అజీజుర్ రెహమాన్, ఎంఈవో శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే చర్యలు

ఎరువుల షాపుల్లో తనిఖీ చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - నకరికల్లు

ఎరువుల కృత్రిమ కొరత సృష్టిస్తే సంబంధిత డీలర్ల పై చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ పుల్లారావు తెలిపారు. నకరికల్లోని ఎరువులు షాపుల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. షాపులలోని బిల్లు పుస్తకాలు స్టాక్ రిజిస్టర్ భౌతిక ఎరువుల స్టాక్ నిలువలు, అమ్మకాలు జరిపిన ఎరువుల వివరాలు మరియు వాటి ధరలను తనిఖీ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ దేవులను ఎమ్మార్పీ ధరకు మించి అమ్మిని, కృత్రిమ కొరత సృష్టించినా వారిపై ఎఫ్‌సిఓ 1985 చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. షాపులలో రైతులకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సిహెచ్.సురేష్, మండల వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు, డిప్యూటీ తహశీల్దార్ టి.కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ విగ్రహ ప్రహరీ గోడను పగలగొట్టడం దుర్మార్గం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహ ప్రహరీ గోడను గుర్తుతెలియని దుండగులు పగలగొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్ అన్నారు. నరసరావుపేట పట్టణం పెద్ద చెరువులో ఇందిరాగాంధీ విగ్రహం చుట్టూ ఉన్న ప్రహరీ గోడను గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారన్న విషయం తెలుసుకున్న అలెగ్జాండర్ బుధవారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు ఇందిరమ్మ విగ్రహ ప్రహరీ గోడను పగలగొట్టడం దుర్మార్గమన్నారు.అన్ని అనుమతులతో 1991లో విగ్రహం ఏర్పాటు చేశామని 35 ఏళ్ల నుండి విగ్రహం ఎలాంటి ఇబ్బంది కలగలేదన్నారు. ఈ విషయమై మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చామన్నారు. ఘటనపై పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు. విగ్రహం వద్ద ఇతర పార్టీలకు సంబంధించి ఫ్లెక్సీలు గాని, జెండాలు గాని పెట్టకుండా చూడాలని అధికారులను కోరారు.

ముక్త్యాల రాజా విగ్రహానికి నివాళులర్పిస్తున్న కెసిపి ఉద్యోగులు

ఘనంగా ముక్త్యాల రాజా 53వ వర్ధంతి

ప్రజాశక్తి -విజయపురిసౌత్

రాజా వాసిరెడ్డి గోపాలకృష్ణ మహేశ్వర ప్రసాద్ ముక్త్యాల రాజా 53వ వర్ధంతిని కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఎంప్లాయిస్ ఘనంగా జరుపుకున్నారు. గురువారం నాగార్జున సాగర్‌లో నెలకొల్పిన విగ్రహానికి ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వి.వెంకటరమణ, సహ ఉద్యోగులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ మాట్లాడుతు ముత్యాల రాజు జగ్గయ్యపేట తాలూకా ముత్యాల గ్రామంలో జన్మించారని, ఈ నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మించడానికి ఆయన మూల పురుషుడని, ఆయన కృషి లేకుంటే ఇక్కడ నాగార్జునసాగర్ నిర్మించే వారు కాదని అన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టు కసం విశేషంగా కృషి చేశారని, వీరి ఉద్యమానికి సహాయకారులుగా ఎన్.జి,రంగారావు, మోటూరి హనుమంతరావు, వావిలాల గోపాలకృష్ణయ్య, కోనేరు కన్నయ్య సహాయంగా నిలిచారని కొనియాడారు. కార్యక్రమంలో హెచ్‌ఓడీలు తదితరులు పాల్గొన్నారు.

ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలు అందజేత

ప్రజాశక్తి - మాచర్ల

వినాయక చవితి పండుగను పురస్కరించుకొని మాచర్ల రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక పార్కు సెంటర్ నందు పట్టణ ప్రజలకు పర్యావరణ హిత మట్టి గణపతి విగ్రహ ప్రతిమలు ఉచితంగా అందచేయడం జరిగింది. రోటరీ, మాచర్ల అధ్యక్షులు, తుమ్మల సత్య ప్రసాద్ కార్యదర్శి ఆలేటి కోటేశ్వరరావు, కోశాధికారి యనమదల వెంకట్రామయ్యలు మాట్లాడుతూ రోటరీ క్లబ్ తరపున 500 విగ్రహాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రోటరియన్లు డాక్టర్ రామ కోటయ్య , మేడం నాగేశ్వర రావు, సత్యనారాయణ, లీలా ప్రసాద్, రామూర్తి, శంకర్, గుండా నాగేశ్వర రావు, నాగూర్ వలి, పోలూరి శ్రీను, జె వి కె యస్ ప్రసాద్, తిర్లికా శ్రీనివాస రావు, యస్.నరసింహరావు, చెరుకూరి నరసింహరావు, సిద్ధం రాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహం ఏర్పాటు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారీ మట్టి గణనాథుడు

నరసరావుపేట పట్టణం కోటప్పకొండరోడ్ లోని గణేష్ సెంటర్ వినాయక విగ్రహ కమిటీ సభ్యులు పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి గణపతి విగ్రహాన్ని ఏర్పాటు చేసి వేడుకలు నిర్వహించారు. గణేష్ ఉత్సవ కమిటీ కన్వీనర్ అల్లంశెట్టి కిషోర్ బాబు మాట్లాడుతూ నరసరావుపేట పట్టణంలో మొట్ట మొదటిగా మట్టి వినాయకుని విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు భక్తులకు మట్టి విగ్రహాలు పంపిణీ చేస్తూ పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. ప్లాస్ట్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఆయా కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

విద్యార్థులకు మానసిక ఒత్తిడి నివారణ గురించి అవగాహన కల్పిస్తున్న డాక్టర్ మీనా

మానసిక ఒత్తిడి నివారణకు కెఎల్‌యులో అవగాహన సదస్సు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించేందుకు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ సరికొత్త ప్రయత్నం మొదలుపెట్టింది. మానసిక కౌన్సిలర్ల ద్వారా విద్యార్థులకు మానసిక ఒత్తిడి నుంచి బయటపడడం ఎలా అనే అంశంపై అవగాహన కల్పిస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరగడంతో పాటు ఆత్మవిశ్వాసంపెరుగుతుందని భావిస్తున్నారు. అందులో భాగంగా మానసిక ఒత్తిడి నివారణ గురించి కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఉమెన్ డెవలప్మెంట్ సెల్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సదస్సుకు విజయవాడలోని లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మానసిక వైద్యురాలు డాక్టర్ మీనా ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఒత్తిడికి గురవుతున్నారని అన్నారు. ఉమెన్ డెవలప్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ కె.రూత్ రమ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో ఏకాగ్రత పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్థసారథివర్మ, వైస్ ఛాన్సలర్లు డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగం డీన్ డాక్టర్ కెఆర్ఎస్.ప్రసాద్, డీన్ సలహాదారు డాక్టర్ హబీబుల్లాఖాన్, ఉమెన్ డెవలెప్ మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రూత్ రమ్య తదితరులు పాల్గొన్నారు.

పిచ్చిరెడ్డిని అభినందిస్తున్న నాయకులు

పీఏసీఎస్ చైర్మన్ పిచ్చిరెడ్డికి అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కార్యాలయంలో ఇటీవల సంఘం చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మంగళగిరి మండలం కాజా గ్రామానికి చెందిన గాదె పిచ్చిరెడ్డిని గురువారం నంబూరు పోలయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం నాయకులు కలిసి అభినందించారు. సంఘం అధ్యక్షులు ఈమని ప్రతాపరెడ్డి, నాయకులు పిచ్చిరెడ్డిని శాలువాతో సత్కరించి బొకే అందజేశారు. అనంతరం ప్రతాపరెడ్డి మాట్లాడారు. మూడు దశాబ్దాల పైగా పార్టీలో పనిచేస్తున్న పిచ్చిరెడ్డి సేవలను దేశం పార్టీ గుర్తించి చైర్మన్ పదవి ఇచ్చి గౌరవించడం అభినందనీయమన్నారు. పిచ్చిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహిం చాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి, హైకోర్టు అడ్వకేట్ డాక్టర్ నంబూరు నాగేశ్వరరావు, సంఘం ప్రతినిధులు అన్నపురెడ్డి బ్రహ్మారెడ్డి, తులాబందుల తాతయ్య, వల్లభాపురపు రాజకుమార్, ఆర్లల శంకరరావు పాల్గొన్నారు.

మద్యం సేవించి నిమజ్జనానికి వెళ్లొద్దు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఖరీఫ్ సీజన్ కావడంతో కాలువలలో నీరు నిండుగా పారుతున్నాయని, మద్యం సేవించి నిమజ్జనానికి వెళ్ళ వద్దని విపత్కర సంఘటనలు జరగకుండా జాగ్రత్తగా నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని మండల మెజిస్ట్రేట్ మరియు తహశీల్దార్ ఐ.సునీత ప్రజలను కోరారు. నిమజ్జ నానికి ముందు రోజే రెవెన్యూ, పోలీస్ శాఖకు సమాచారం ఇవ్వాలని కోరారు. మండల వ్యాప్తంగా 96 విగ్రహాలకు అనుమతినిచ్చినట్లు స్థానిక పోలీసులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం వరకు కురిసిన వర్షం విగ్రహాల వద్ద జరిగే పూజ కార్యక్రమాలకు తీవ్ర అంతరాయము కలిగించినప్పటికీ పూజా కార్యక్రమాలు జరిగాయన్నారు.

కార్మిక వర్గం అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

రానున్న రోజుల్లో కార్మిక వర్గం మీద పాలకవర్గాలు పెద్ద ఎత్తున శ్రమ దోపిడీ చేయడానికి దారులు వేస్తున్నారని సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సిఐటియు అఖిలభారత మహాసభలు 2025 డిసెంబర్ 31వ తేదీ, 2026 జనవరి 1,2,3,4 తేదీల్లో విశాఖపట్నంలో జరుగుతున్న సందర్భంగా జయప్రదం చేయాలని కోరుతూ తాడేపల్లి ముగ్గు రోడ్‌లో గురువారం వివిధ రంగాల కార్మికుల విస్తృత సమావేశం నిర్వహించారు. కార్మిక వర్గం ఐక్యంగా క్షేత్రస్థాయిలో నిలబడాలని ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ అనుకూల విధానాన్ని తీసుకొస్తున్నారని విమర్శించారు. కార్మిక వర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కాల రాసి, నాలుగు లేబర్ కోడ్లు తీసుకొస్తున్నారని మండిపడ్డారు. అంగన్‌వాడీ, ఆశ, మున్సిపల్ ఇతర రంగాల కార్మికులపై మరింత పని భారం పెంచుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా నిలబడాలని కోరారు. ఈ సందర్భంగా ముగ్గు రోడ్డు ఏరియా సిఐటియు సమన్వయ కమిటీ కన్వీనర్‌గా కె.బాబురావు, కో కన్వీనర్‌గా సుమతి, విజయబాబు, కామాక్షిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

బ్యాంకింగ్ సేవలు అన్ని వర్గాల ప్రజలకు చేరువ కావాలి

-రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జిఎం మహాన

మాట్లాడుతున్న ఆర్‌బిఐ జిఎం ఆర్.కె.మహాన

ప్రజాశక్తి - తెనాలి

పేద, మధ్య తరగతి ప్రజలకు బ్యాంకింగ్ రంగ సేవలు చేరువ చేసేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కృషి చేస్తుందని, దానికి కో-ఆపరేటివ్ బ్యాంకుల సహకారం కూడా అవసరమని ఆర్.బి.ఐ. జనరల్ మేనేజర్ (ఏపి) ఆర్.కె. మహాన అన్నారు. పట్టణంలో కొత్తపేట మోటు మర్రి వారి వీధిలో నూతనంగా ఏర్పాటు చేసిన ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ శాఖను గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం బ్యాంక్ చైర్మన్ జె.వి.సత్యనారాయణమూర్తి అధ్యక్షతన రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన సభలో మహాన మాట్లాడారు. దేశ ఆర్థికవ్యవస్థ బలోపేతానికి గ్రామీణ, పేద, మధ్యతరగతి వర్గాలను భాగస్వామ్యం చేసేందుకే జన్ ధన్ ఖాతాలను ప్రారంభించినట్లు చెప్పారు. డిపాజిట్ దారుల సంక్షేమం ప్రధాన లక్ష్యంగా బ్యాంకులు ఉండాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన బ్యాంకు ఛైర్మన్ జె.వి.సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఇరు తెలుగు రాష్ట్రాలలో ది విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటివరకు 56 శాఖలు ఉండగా తెనాలి శాఖ ప్రారంభంతో ఆ సంఖ్య 57కు చేరిందన్నారు. మాజీ శాసనసభ్యులు, సహకార పితామహుడు మానం అంజనేయులు, బ్యాంకు వైస్ ఛైర్మన్ చలసాని రాఘవేంద్రరావు మాట్లాడారు. కార్యక్రమంలో తెనాలి మాజీ శాసన సభ్యురాలు డాక్టర్ గోగినేని ఉమ, కుమార్ పంప్స్ ఆదినేత కొత్త సుబ్రమణ్యం, రాష్ట్రంలోని వివిధ కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్ లు పి.ఆర్.వి.పి.ఎస్.రంగరాజు, డి.ఎల్.కాంతారావు, ఎం.హరిప్రసాద్, జి.వెంకటేశ్వరరావు, ఎల్లారావు, బ్యాంకు డైరెక్టర్స్ ప్రొఫెసర్ నన్నపనేని అంజయ్య, చిన్నం కోటేశ్వరరావు, డిప్యూటీ సీఈఓ ఎంవి గణేష్ కుమార్, విజయవాడ జోనల్ మేనేజర్ ఎన్ ఎస్ ర్ మూర్తి, తెనాలి బ్రాంచ్ మేనేజర్ జి ఎల్ వి ప్రకాశరావు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు పాల్గన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు తరపున ఆర్బిఐ జిఎం మహానను ఘనంగా సత్కరించారు.

ఎరువుల దుకాణాలు తనిఖీ

ప్రజాశక్తి - పెదనందిపాడు

ఎరువుల స్టాకును పరిశీలిస్తున్న ఏవో సుబ్రహ్మణ్యం

మండలంలోని జి జి పాలెం గ్రామంలోని రాధా రమణ ఎంటర్ప్రైజెస్, పెదనందిపాడు జిడిసిఎంఎస్ మరియు భారతి ట్రేడర్స్ పాలపర్రు మొదలగు ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి భౌతిక నిలువలు పరిశీలించారు. కచ్చితంగా రైతులు కు అమ్మిన ఎరువులు వివరాలను అదే రోజున ఈ పాస్ మిషన్ లో వివరాలను నమోదు చేసి ఈ పాస్ సేల్స్ మరియు భౌతిక విలువలకు వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు. అదేవిధంగా రైతులకు ఎంఆర్పి ధరలకే ఎరువులను విక్రయించాలని సూచించారు. అనంతరం మండలంలోని అన్నవరం గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు, ప్రత్తి పొలంలో పచ్చ దోమ పేనుబంక మరియు తెల్ల దోమ ఉన్నట్లు గమనించి నివారణకు మోనోక్రోటోఫాస్ 2 మిల్లీలీటర్లు ఒక లీటర్ నీటికి కలిపి లేదా ఎసిటమాప్రైడ్ 1..5 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్‌కె ఇంచార్జ్ మల్లికార్జున, రైతులు పాల్గొనారు.

అనంతవరం సెంట్రల్ నర్సరీలో వినూత్నంగా చెట్ల సంరక్షణ

ప్రజాశక్తి - తుళ్లూరు

సంచుల్లో చెట్లను సంరక్షిస్తున్న దృశ్యం

రాజధాని అమరావతిలో అధిక ఉష్ణోగ్రతలను తగ్గించి, చల్లదనం,పచ్చదనంను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.ఇందులో భాగంగా రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు మండలం అనంతవరంలో సెంట్రల్ నర్సరీని ఏర్పాటు చేసి చెట్లుకు డ్రిప్ పద్ధతిలో నీరు అందిస్తోంది. అమరావతి డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎడిసిఎల్) ఆధ్వర్యంలో కొంతమంది కార్మికులు చెట్లకు కావాల్సిన ఎరువులను అందిస్తూ సంరక్షిస్తున్నారు. రాష్ట్రంలో రహదారుల నిర్మాణం సందర్భంగా తొలగించాల్సిన చెట్లను వేర్లతో సహా జాగ్రత్తగా పెకిలించి నార సంచుల్లో భద్రంగా సెంట్రల్ నర్సరీకి తరలించారు. రావి, మర్రి, వేప, చింత,మద్ది,వెలగ తదితర చెట్లను నర్సరీలో ఉంచి వాటిని జాగ్రత్తగా కాపాడుతున్నారు. వీటిని రాజధాని అమరావతి లో చేపట్టిన రోడ్లు నిర్మాణం పూర్తయ్యాక వాటికి ఇరువైపులా నాటుతారు. 10 - 20 ఏళ్ల మధ్య వయస్సు కలిగిన చెట్లు నర్సరీలో కనిపిస్తున్నాయి. పురపాలక శాఖ మంత్రి పి.నారాయణ ఇటీవల రాజధానిలో పర్యటన సందర్భంగా సెంట్రల్ నర్సరీలో చెట్ల సంరక్షణ తీరును పరిశీలించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు అనంతవరంలో నిర్వహించడం విశేషం.

రైతులకు క్రిమిసంహారక మందులు పంపిణీ చేస్తున్న అధికారులు

జీవ ఎరువుల వాడకంతో రైతులకు ప్రయోజనాలు

ప్రజాశక్తి - పెదకాకాని

జీవ ఎరువుల వాడకంతో భూసారం పెరిగి రైతులకు మంచి దిగుబడి అందిస్తుందని గుంటూరు జిల్లాడిఆర్‌సి (జిల్లా వనరుల కేంద్రం) డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ సునీత తెలిపారు. గురువారం మండల పరిధిలోని నంబూరు గ్రామంలోని రైతు సేవ కేంద్రంలో రైతు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో భూములు వాటి యొక్క ఆరోగ్యం, జీవన ఎరువుల వాడకం వలన కలిగే లాభాలు గురించి, చౌడు భూముల పునరుద్ధరణ గురించి వివరించారు. గుంటూరు డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఎన్.మోహనరావు మాట్లాడుతూ మండలంలో 11000 ఎకరాలు వరి సాగు చేస్తున్నారని, దానికి కావాల్సిన ఎరువులు ఆర్ఎస్‌కెల ద్వారా పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. కార్యక్రమంలో స్థానికి మండల వ్యవసాయ అధికారి కె.రమణ కుమార్, గ్రామ పెద్దలు మాకిరెడ్డి జయరామి రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ఆర్థిక సాయం చేస్తున్న కాట్రగడ్డ మధు, తదితరులు

బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఇటీవల అనారోగ్యానికి గురై, హాస్పిటల్లో చికిత్స పొంది, ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఏం టీ ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త ఆలూరి సాంబశివరావును గురువారం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు పరామర్శించారు. టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదన రావు తన సొంత నిధుల నుండి పదివేల రూపాయలను అనారోగ్య బాధితుడు సాంబశివరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రహ్మణ్యం, ఎమ్మార్పీఎస్ నాయకులు అద్దేపల్లి నాగేశ్వరరావు, షేక్ నాగూర్ వలి, షేక్ కరీమా, షేక్ మస్తాన్ బి, పఠాన్ మస్తాన్‌వలి, షేక్ గౌస్, వడ్డేశ్వరం పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

జరుగుతున్న అన్న క్యాంటీన్ పనులు

అన్న క్యాంటీన్ నిర్మాణానికి అవరోధం కల్పిస్తున్న వర్షాలు

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండల కేంద్రం దుగ్గిరాలలోని రైలు పేలో 60 లక్షల రూపాయలతో నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ పందులకు వర్షం తరచూ అడ్డంకిగా మారినది. అక్టోబర్ రెండవ తేదీ గాంధీ జయంతి నాటికి పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. పునాదుల్లో వర్షపు నీరు నిలిచినప్పటికీ ఇంజన్లతో తోడి పనులు నిర్వహిస్తున్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి గూడూరు వెంకటరావు, గద్దె శ్రీనివాస్ పర్యవేక్షిస్తూ పనులు శరవేగంగా జరిగేందుకు సహకరిస్తున్నారు.

బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎక్స్‌లెన్స్ అవార్డులు

ప్రజాశక్తి-గుంటూరు

బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10వ తరగతి, 12వ తరగతి ప్రతిభ చూపిన వంద మంది విద్యార్థులకు అకడమిక్ ఎక్స్‌లెన్స్ అవార్డులు ప్రదానం చేశారు. కొంత మంది విద్యార్థులకు నగదు పురస్కారం అందచేశారు. స్థానిక పట్టాభిపురంలోని అబుల్ కలాం ఆజాద్ ఉర్దూ ఘర్ కమ్ షాదీఖానాలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మైనారిటీ వ్యవహారాల సలహాదారు మొహమ్మద్ అహ్మద్ షరీఫ్, గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ ముఖ్య అతిథులుగా పాల్గొని అవార్డులు ప్రదానం చేశారు. ఎం.ఎ.షరీఫ్, ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. డ్రాప్ అవుట్ విద్యార్థులు, వత్తి విద్యా కోర్సులు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు మొదలైన వాటిపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడతుందని చెప్పారు. సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించటానికి కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. బ్రైట్ హారిజన్స్ ఫౌండేషన్ చైర్మన్ ఎం.కె.ఎస్. మొహియుద్దీన్ అవార్డు కార్యక్రమం లక్ష్యాలను వివరించారు. కార్యక్రమంలో బిహెచ్ఎఫ్ బోర్డు సభ్యులు డాక్టర్ కాలేషావలి, హసన్ అహ్మద్, సలీం బాషా జనరల్ సెక్రెటరీ సయ్యద్ చాంద్‌బాషా, వైస్ చైర్మన్ మొహమ్మద్ ఖలీద్ ఇక్బాల్ పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

క్వాంటమ్ వ్యాలీ పోటీలకు ఆర్‌విఆర్ జెసి విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ దేశాలను ఆకర్షించేలా 'అమరావతి క్వాంటమ్ వ్యాలీ' నిర్మాణానికి విద్యార్థులు అద్భుత సాంకేతిక ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి, సిఎం చంద్రబాబునాయుడు ఆకాంక్షిస్తున్న ఆవిష్కరణ ఆంధ్ర విజన్‌ను విజయవంతం చేయాలని ప్రముఖ సాంకేతిక నిపుణులు డాక్టర్ కె.శ్రీనివాస్ పేర్కొన్నారు. క్వాంటమ్ టెక్నాలజీకు ప్రపంచకేంద్రంగా అమరావతిని మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో నిర్వహించనున్న అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయటానికి కళాశాలలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు క్వాంటం కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ, బ్లాక్‌చెయిన్ వంటి సాంకేతిక విభాగాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అమరావతి క్వాంటం వ్యాలీ భారతదేశ ఇన్నోవేషన్ శక్తిని ప్రపంచానికి పరిచయం చేసే ప్రధాన వేదిక కానున్నదని కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డాక్టర్ జగదీష్ కె పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రెటరీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాస్, డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వికలాంగుల కేటగిరీకి నేడు మెడికల్ బోర్డు పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు

డిఎస్సీ 2025 ధ్రువపత్రాల పరిశీలనకు హాజరైన విభిన్న ప్రతిభావంతులకు కేటగిరీకి సంబంధించిన అభ్యర్థులు గుంటూరు ప్రభుత్వ సమగ్రాసుపత్రిలో నేడు జరిగే మెడికల్ బోర్డు పరీక్షకు అన్ని ధ్రువపత్రాలతో హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షకు హాజరై వారి సామర్థ్యానికి సంబంధించిన ధ్రువపత్రం పొందాలన్నారు. అలాగే సామర్థ్య పరీక్ష కోసం ఒక్కొక్క అభ్యర్థి రూ.1500లు ప్రభుత్వ హాస్పిటల్ వారికి చెల్లించాల్సి ఉంటుందన్నారు.

కొమ్మారెడ్డి బసివిరెడ్డి గోల్డ్ మెడల్ ఏర్పాటు

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ బుద్ధిజం విభాగంలో కొల్లి బసివిరెడ్డి పేరుతో పీజీలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి ప్రతి ఏటా గోల్డ్ మెడల్ అందించడానికి బసివిరెడ్డి తమ్ముడు కుమార్తె డాక్టర్ ముల్లంగి అరుణకుమారి మూడు లక్షల రూపాయల నగదును అందించారు. సదరు చెక్కును రిజిస్ట్రార్ జి సింహాచలంకు అందించారు. అరుణకుమారి సౌత్ సెంట్రల్ రైల్వేలో సీనియర్ మెడికల్ ఆఫీసర్‌గా పదవీ విరమణ చేశారు. గుంటూరు జిల్లా తూములూరుకు చెందిన బసివిరెడ్డి గుంటూరు కోర్టులో అడ్వకేట్‌గా పనిచేశారని చెప్పారు. ఆదేవిధంగా అల్పాదాయ వర్గాలకు ఉచితంగా న్యాయ సలహాలు అందించేవారని, వీధి కుక్కల సంరక్షణ సంఘం జీవరక్షకు అధ్యక్షునిగా పని చేశారని, నాటి తోలుబొమ్మలాట కళ ద్వారా సాంఘిక అసమానతలను రూపుమాపడానికి కూడా ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు.

శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులతో ప్రిన్సిపాల్

సెయింట్ ఆన్స్‌లో ముగిసిన సాఫ్ట్‌స్కిల్స్ శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కాలేజీలో నాంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 8 రోజులుగా నిర్వహించిన సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్‌లో శిక్షణ ముగిసింది. నాంది ఫౌండేషన్ సౌత్‌జోనల్ అధికారిణి శ్రీలక్ష్మి సహకారంతో, ట్రైనర్ రజనీకుమారి ఈ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ అనంతరం విద్యార్థినులకు సర్టిఫికెట్లు అందచేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ సంధ్య కార్యక్రమాన్ని నిర్వహించినందుకుగాను ప్లేస్‌మెంట్ ఆఫీసర్ డాక్టర్ జె.ప్రతాప్‌రెడ్డి, ఐక్యూఎసి కన్వీనర్ ఆర్.షారూన్‌రోజ్‌ను అభినందించారు.

ఇనాం భూముల సమస్య పరిష్కరించాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ డిమాండ్

మాట్లాడుతున్న సూర్యనారాయణరెడ్డి

ప్రజాశక్తి - వినుకొండ

రైతులను వేధిస్తున్న ఇనాం భూ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించి రైతులకు హక్కులు కల్పించాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సూర్యనారాయణ డిమాండ్ చేశారు. పట్టణంలోని పుతుంబక వెంకటపతి భవన్‌లో రైతు సంఘం మండల కన్వీనర్ అధ్యక్షతన గురువారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సూర్యనారాయణ పాల్గొని మాట్లాడారు. ఇనాం భూముల సమస్యలు రైతులను కొన్ని దశాబ్దాలుగా పట్టిపీడిస్తున్నాయని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 5 లక్షల ఎకరాలకు పైగా ఇనాం భూముల సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, వినుకొండ నియోజక వర్గంలో 15వేల ఎకరాలకు పైగా రైతులు అగ్రహార భూముల సమస్యలు నేటికీ వెంటాడుతున్నాయని అన్నారు. 1956లో ఇనాం ఎబాలిష్ యాక్ట్ ద్వారా ప్రభుత్వం రైతులకు ఓఆర్సీ రైత్వారీ పట్టాలు ఇవ్వటం జరిగిందన్నారు. కానీ అప్పట్లో ఎక్కువమంది రైతులకు తెలియక ఇనాం అగ్రహార భూములకు హక్కులు సాధించుకోలేకపోయారని వివరించారు. నాడు ప్రభుత్వం ఇనాం రద్దు చేస్తూ ప్రతి తాలూకా కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక ఇనాం తహశీల్దారును ఏర్పాటు చేసి భూ యజమానులకు ఒక భాగం కేటాయించి మిగిలిన మూడు భాగాల భూమిని రైతులకు పట్టాలి ఇచ్చి హక్కులు కల్పించడం జరిగిందన్నారు. రైతులకు తెలియకపోవటంతో అధిక శాతం ఒఆర్సి రైతు వారీ పట్టాలు పొందలేదని, నేటికీ రెవెన్యూ రికార్డుల్లో అగ్రహారికల పేర్లు రావటం వలన సమస్యలు అలాగే ఉండిపోయాయని అన్నారు. ఇటీవల రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రాష్ట్రవ్యాప్తంగా 70గ్రామాలు ఇనాం సెటిల్మెంట్ పరిధిలో ఉన్నాయని, త్వరలో వాటి పరిష్కరిస్తామని ప్రకటించడం జరిగిందన్నారు. కానీ రాష్ట్ర వ్యాప్తంగా 120 గ్రామాలు పైగానే ఇనాం సెటిల్మెంట్ గ్రామాలు ఉన్నాయని, మిగిలిన గ్రామాల వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరుగుతుందన్నారు. అగ్రహార భూ సమస్యలు ఉన్న గ్రామాలను ప్రభుత్వం గుర్తించి ఇనాం సెటిల్మెంట్ గ్రామాలుగా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. అగ్రహారం భూ సమస్యలు ఉన్న గ్రామాల్లో రైతులందరూ ఐక్యంగా ఉండి పోరాటం ద్వారానే సాధించుకోగలమన్నారు. ప్రతి గ్రామంలో సదస్సులు నిర్వహించి రైతుల్లో అవగాహన రైతు సంఘం ఆధ్వర్యంలో కల్పిస్తామని తెలిపారు. ప్రముఖ న్యాయవాది నల్లపూస రామ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఇనాం ఎబాలిష్ యాక్ట్‌లో సర్వీస్ ఇనాం, ఇనిస్టిట్యూట్ ఇనాం గురించి వివరించారు. రైతులందరూ ఐక్యంగా పోరాటం చేయడం ద్వారా రైతుకు అనుకూలంగా ఉన్న ఇనామీ యాక్ట్ చట్టం ద్వారా ప్రతి ఒక్కరు భూమి హక్కులు పొందవచ్చని తెలిపారు. సమావేశంలో రైతు సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు, నాయకులు కే. హనుమంతరెడ్డి, ముని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వివిఐటియులో మాట్లాడుతున్న విద్యాసాగర్, హాజరైన నూతన ఇంజనీరింగ్ విద్యార్థులు

మంచి నడవడికతో విజయాలు సొంతం

వివిఐటియు విసి విద్యాసాగర్ - ఇంజనీరింగ్ మొదటి సంవత్సర విద్యార్థులకు తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధి నంబూరు గ్రామంలోని వాసిరెడ్డి వెంకటాద్రి సాంకేతిక విశ్వవిద్యాలయంలో గురువారం నూతన విద్యా సంవత్సరం మొదటి ఏడాది విద్యార్థుల తరగతులు ప్రారంభం మయ్యాయి. కళాశాలలో నిర్వహించిన 2025–26 విద్యాసంవత్సరము మొదటి ఏడాది విద్యార్థుల తరగతుల ప్రారంభ కార్యక్రమములో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈఏపీ సెట్ 2025 లో టాప్ ర్యాంకర్లగా నిలిచి, విశ్వవిద్యా లయంలో ప్రవేశం పొందిన విద్యార్థులు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ మంచి నడవడికతో ఉంటే విజయం తప్పక వరిస్తుందని వివిఐటియా విశ్వసిస్తుందని, క్రమశిక్షణలో కూడిన అధునాతన విద్య, ఉపాధి, నైపుణ్యాలతో పాటుగా విద్యార్థులకు మంచి అనుభూతులను, జ్ఞాపకాలను వివిఐటి విశ్వవిద్యాలయం అందిస్తుందని అన్నారు. వివిఐటి విశ్వవిద్యాలయంగా ప్రకటించిన వెంటనే విద్యార్థులు తల్లిదండ్రులనుండి అనూహ్య స్పందన లభించిందని, వారి నమ్మకం మాపై మరింత బాధ్యత పెంచిందని అన్నారు. విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ కొడాలి రాంబాబు మాట్లడుతూ విశ్వవిద్యాలయంలో మౌలిక వసతులు సీమన్స్ ఎక్సెలెన్స్, గూగుల్ కోడ్ ల్యాబ్ పూర్తి స్థాయిలో వినియోగించుకోవటం వలన విద్యార్థులు ఉపాధి కల్పనకు అవసరమైన మెరుగైన నైపుణ్యాలను సంపాదించుకోవచ్చని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణా పద్ధతులు అవలంబించేందుకు, వారిలోని విలువలను పెంపొందించేందుకు దోహదపడుతుందని తెలిపారు. వివిఐటియు రిజిస్ట్రార్ డాక్టర్ వై.మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ మెరుగైన భవిష్యత్తుకు విద్యార్థుల కృషి కీలకమని వారి కృషికి సరిపడా అన్ని వసతులను వివిఐటి విశ్వవిద్యాలయం అందిస్తుందని తెలిపారు. అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లడుతూ లక్ష్యాన్ని మొదటి నుంచి నిర్దేశించుకుని, విద్యార్థులు 100 శాతం తరగతులకు హాజరుకావాలని సూచించారు. ఈ విద్యాసంవత్సరం నుండి ప్రారంభించిన అప్పాస్కూల్ ఆఫ్ బిజినెస్ కోర్సులకు మంచి స్పందన లభించిదని అన్నారు. ఈ కార్యక్రమములో వైస్ చైర్మన్ వాసిరెడ్డి మహదేవ్, సెక్రెటరి సూర్యదేవర బదరిప్రసాద్, అకడమిక్ డీన్ డాక్టర్ కె. గిరిబాబు, విభాగాధి పతులు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

డ్రైయిన్లలో వ్యర్థాలు నిలవకుండా చూడాలి

ప్రజాశక్తి-గుంటూరు

కాల్వలు పరిశీలిస్తున్న కమిషనర్

గుంటూరు నగరంలో అంతర్గత డ్రైన్లలో వ్యర్థాలు నిల్వకుండా ప్రజారోగ్య అధికారులు, కార్యదర్శులు ప్రత్యేకదృష్టి సారించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం ఏటి అగ్రహారం, అంకమ్మనగర్, కంకరగుంట ఆర్‌యుబి, బ్రాడీపేట, అరండల్‌పేట తదితర ప్రాంతాల్లో పర్యటించి పారిశుద్ధ్యం, అభివృద్ధి పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున అంతర్గత డ్రైన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయడం ద్వారా డ్రైన్లు పొంగే సమస్య రాకుండా చూడాలన్నారు. అలాగే అంతర్గత డ్రైన్ల నుండి మురుగు మేజర్ డ్రైన్లలో కలిసే ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మెష్ ల వద్ద వ్యర్థాలను తొలగించాలన్నారు. బ్రాడీపేట 1/18లో చేపట్టిన రోడ్డు విస్తరణలో డెబ్రిస్‌ని తొలగించాలని, అరండల్ పేట 3 వంతెనల దగ్గర వర్షానికి నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉన్న ఆక్రమణలను తొలగించాలని పట్టణ ప్రణాళిక కార్యదర్శు లను ఆదేశించారు. పర్యటనలో డిఈఈ వెంకటరమణ, పట్టణ ప్రణాళిక, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.